


సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ వారపత్రిక

# రాజధాని వార్తలు

భారత అంతరిక్ష పరిశోధనా రంగంలో దశాబ్దాలపాటు శ్రమించి దేశీయ మిస్సైల్స్, రాకెట్ల రూపకల్పనకు విశేష కృషి చేసిన భారత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాంకు **'రాజధాని వార్తలు'** అక్షర నివాళి



ఆదివారం 4 అక్టోబరు, 2015 | అమరావతి. సంపుటి : 1 సంచిక 1 | www.rajadhanivartalu.com, facebook.com/rajadhaniv | పేజీలు 8 వెల : రూ. 5.00

వివరాలు 2లో
**హరిత.. రాజధాని**
- అక్టోబర్ 22న పది లక్ష మొక్కలు నాటేందుకు సీఎం ఆదేశాలు



వివరాలు 3లో
**పొంచి ఉన్న ప్రమాదం**
- రోజురోజుకూ విరిగి పడుతున్న నది ఒడ్డు



వివరాలు 5 లో
**గతం**
కాకతీయ చరిత్ర

వివరాలు 6 లో
**ఆమె**



వివరాలు 6లో
**ఔటర్ రింగ్ ఏనాటికో..?**
- టెండర్ల ప్రకటన వరకు వచ్చి ఆగిన బైపాస్ రోడ్, బ్యారేజి నిర్మాణం పనులు



వివరాలు 7లో
**ఆ ముగ్గురు..**
- భారత క్రికెట్‌ను ముగ్గురు క్రికెటర్లు తమ విశేష ప్రతిభతో శాసిస్తున్నారు



వివరాలు 2లో
**ఏపీలో ప్రపంచ రాజధాని నిర్మాణమే లక్ష్యం**
- ఏపీ సీఎం చంద్రబాబు
- ఏపీపై ప్రపంచం చూపు



వివరాలు 4 లో
**పచ్చని పల్లెకళ కు సింగపూర్ సింగారమా?**





## చంద్రబాబు సింగపూర్ పర్యటన హైలెట్స్

- అమరావతి నిర్మాణం, అక్టోబరు నెలలో 22వ తేదీన రాజధాని శంకుస్థాపన మరియు పలు అంశాలపై చర్చించడానికి బాబు సింగపూర్ వెళ్ళారు.
- అక్కడ సింగపూర్ ప్రధానమంత్రి లీసాన్‌లూంగ్‌ను సింగపూర్ మంత్రి ఈశ్వరన్‌ను ఆహ్వానించారు. అలాగే సింగపూర్‌లో పలు సంస్థలను ఏ.పి.లో పెట్టుబడులకు ఆహ్వానించారు.
- 'ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సౌత్ ఏషియన్ స్టడీస్' సదస్సులో బాబు ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్‌ను భారతదేశ సిలికాన్‌వ్యాలీ తయారు చేసే లక్ష్యంలో భాగంగా 'నవకల్పన నిధి'ని ప్రారంభించనున్నట్లు సదస్సులో తెలిపారు.
- సింగపూర్ దేశ 2 లో

## లక్ష్యసాధన దిశగా తుళ్ళూరు సిఆర్‌డిఎ

- 34467.57 ఎకరాల భూములు సమీకరణ
- కొలిక్కి వస్తున్న గ్రామకంతాల సమస్యలు
- పింఛన్‌ల పంపిణీ, ఉపాధి, ఉద్యోగ శిక్షణా తరగతుల నిర్వాహణలో ముందడుగు



కమిషనర్ శ్రీకాంత్



ఆర్‌వి తుళ్ళూరు ప్రతినిధి

భూ సమీకరణ లక్ష్య సాధన దిశగా తుళ్ళూరు సీఆర్‌డీఏ కార్యక్రమాలను రూపొందించిందని కమిషనర్ శ్రీకాంత్ అన్నారు. ఆయన ఆదివారం రాజధాని వార్తలు ప్రతినిధితో మాట్లాడుతూ నవ్యాంధ్ర రాజధాని నిర్మాణం కోసం 36976.13 ఎకరాలు భూములు సేకరించడంతో పాటు ఈ ప్రాంతంలోని యువతకు నైపుణ్యం, శిక్షణ, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. భూమిలేని నిరుపేదలకు ఉపాధి శిక్షణ ద్వారా స్వయం ఉపాధి కల్పించాలని, పింఛన్‌దారులకు మెరుగైన జీవితం 2 లో

## ఇసుకలో ఇరుకు విషయాలు

- అక్రమ ఇసుక రవాణాతో ప్రభుత్వానికి గండి
- పేదలకు ఇసుక భారం
- డ్వాక్రా మహిళలకూ తప్పని ఇక్కట్లు



ఆర్‌వి తుళ్ళూరు ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకముగా ప్రారంభించిన మైనింగ్ విభాగాన్ని ప్రక్షాళన చేయాలని లీజ్‌లను డ్వాక్రా మహిళలకు అప్పజెప్పారు. ఐతే డ్వాక్రామహిళలకు ఇక్కట్లు పెరిగాయి,ప్రభుత్వం అనుకున్న లక్ష్యం పక్కదారి పట్టింది. పేదల ఇళ్ళకు ఇసుక భారంగా మారింది. ప్రభుత్వ ఖజానాకూ గండి పడింది. దీనంతటికీ కారణంమైన ఇసుకలో ఇరుకు ఇషయాలలోకి వెళితే.. కుక్కతోక వంకర సామెతలాగా మైనింగ్ మాఫియా అడ్డగోలుగా అక్రమ రవాణా జరుగుతూనే ఉన్నది. రాత్రిళ్ళు అయితే లారీలు 2 లో

## మేము సైతం...

సప్తసముద్రాలు దాటినా నా మూలాలు ఇక్కడే ఉన్నాయని నేనెప్పుడూ మరిచిపోలేదు. నేను పుట్టి పెరిగిన కుగ్రామాలు ప్రపంచశ్రేణి మహారాజధానిగా రూపాంతరం చెందుతున్నాయన్న ఆనందం అణువణువునా ప్రవహిస్తుంటే, సస్యశ్యామలమైన భూమి, పట్టణాలకు పట్టెడన్నం పెడుతున్న ఈ ప్రాంతం, ఆధునిక హంగులతో కాంక్రీట్ జంగిల్‌గా మారితే ఈ మట్టిని పెనవేసుకున్న వేలాదిమంది జీవనపయనం ఎలా సాగుతుందన్న ఆందోళన నన్ను పట్టి పీడిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లోనే 'అక్షరం వేయి మెదళ్లకు కదలిక రప్పిస్తుందన్న' నార్లవారి మాటను బాటగా చేసుకొని ప్రజావాణిని వేదికగా ప్రతిధ్వనించాలని సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ వారపత్రికగా మీముందుకు 'రాజధాని వార్తలు'.......ను తెస్తున్నాం. ప్రపంచీకరణ వైకుంఠపాళిలో సర్వకాటుకు గురైన అభాగ్యులకు కోటిగొంతుల గళంగా, రాజధాని ప్రాంత ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా 'రాజధాని వార్తలు' మార్చాలన్నదే మా ప్రయత్నం. ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభం అయిన పత్రికా రంగాన్ని సుపరిపాలనకు వినియోగిస్తామని మాటిస్తున్నాం.. ఆచరణాత్మక, ఉత్తమ జర్నలిజాన్ని మీకందించే 'రాజధాని వార్త'లను మనసారా ఆశీర్వదిస్తారని ఆశిస్తూ....

మీ

పఠాన్ హెచ్.ఖాన్, చీఫ్ ఎడిటర్

## నింగికి పీఎస్ఎల్‌వీ సీ 30 ఆస్ట్రోశాట్

### విస్తృత స్థాయిలో రోదసీ పరిశోధనలు



అంతరిక్ష రహస్యాలను ఛేదించటానికి ఇస్రో సోమవారం 10 గంటలకు పీఎస్ఎల్‌వీ సీ 30 ఆస్ట్రోశాట్‌ను నింగిలోకి పంపేందుకు అన్ని ఏర్పాట్లూ చేసింది. దేవతా కణాలతో సహా విశ్వమూలాలు, రేడియో ధార్మికత, రోదసిలోని వాతావరణం, నక్షత్ర మండలాలు, సూపర్‌నోవా, ఎక్స్‌రే పల్సార్లపై పరిశోధన జరుపుతుందని ఉపగ్రహ డైరెక్టర్ కే సూర్యనారాయణ తెలిపారు. దీనికోసం అత్యాధునిక సాంకేతిక పరికరాలను అమర్చనున్నారు. నిజానికి కస్తూరి రంగరాజన్ ఇస్రో ఛైర్మన్‌గా 1996 పనిచేస్తున్న సమయంలో ఈ ప్రతిపాదన రూపుదిద్దుకుందని, పరికరాల రూపకల్పన 2003లో పూర్తయిందని ఆయన చెప్పారు. ఈ ప్రాజెక్టుకు 2004లో కేంద్ర ఆమోదం తెలిపినా, ఆస్ట్రోశాట్ కార్యరూపం దాల్చటానికి 11 ఏళ్లు పట్టింది. శక్తిమంతమైన ఆస్ట్రోశాట్ రోదసీలో సేకరించిన సమాచారాన్ని నిక్షిప్తం చేసుకుం టుంది. దానిని బెంగుళూరు కేంద్రం ఎప్పటికప్పుడు డౌన్‌లోడ్ చేసుకుంటుంది. ఏదిఏమైనా ఆస్ట్రోశాట్ ప్రయోగంతో ప్రపంచ ప్రజలకు ఎన్నో ఆసక్తికర విషయాలు తెలుస్తాయి.

అమరావతి రాజధాని ప్రాంత ప్రజలకు శుభవార్త !

మీ ముంగిట...

సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ, వార పత్రిక

రాజధాని వార్తలు



నవ్యాంధ్ర రాజధానిలో 29 గ్రామాలతో పాటు అమరావతి, తుళ్ళూరు, తాడికొండ, పెదకాకాని మండలాలు, తాడేపల్లి, మంగళగిరి మున్సిపాలిటీలు, గుంటూరు, విజయవాడ నగరాలకు సంబంధించిన సమగ్ర సమాచారంతో మీ ముందుకు రాబోతున్న సమగ్ర వార పత్రిక "రాజధాని వార్తలు"

గమనిక : 'రాజధాని వార్తలు' వారపత్రిక వార్షిక చందాలు, ప్రచార ప్రకటనల కొరకు సంప్రదించాల్సిన మా చిరునామా : రాజధాని వార్తలు

డో.నెం. 6-45/1, రాయపూడి పోస్ట్, తుళ్ళూరు మండలం,
గుంటూరు జిల్లా (ఆం.ప్ర) పిన్ : 522237
సెల్ : 9010919678, 9010754435, 9440662699,
email : rv@rajadhanivartalu.com, www.rajadhanivartalu.com

నవ్యాంధ్ర రాజధాని సీడ్‌క్యాపిటల్‌లో తొలిసారిగా ప్రారంభించబడుతున్న

సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ వారపత్రిక
రాజధాని వార్తలు

వారపత్రిక మేనేజ్‌మెంట్‌కు, ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేయుచున్న ముఖ్య అతిధులకు, గౌరవ అతిధులకు ఆత్మీయ అతిధులకు, రాజధాని ప్రాంత ప్రజలకు, బంధుమిత్రులకు ఇదే మా అపూర్వ ఘన ఆహ్వానము.......

మీ ఆశీస్సులు కోరే రాజధాని వార్తలు

నవ్యాంధ్ర రాజధాని సీడ్‌క్యాపిటల్‌లో తొలిసారిగా ప్రారంభించబడుతున్న

'రాజధాని వార్తలు'

వారపత్రిక మేనేజ్‌మెంట్‌కు

హార్ధిక శుభాకాంక్షలు

మీ అభివృద్ధి ఆకాంక్షిస్తూ .......

ఏ.పి.సి.ఆర్.డి.ఏ, ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా అసోషియేషన్, తుళ్ళూరు

## నవ్యాంధ్ర రాజధాని పాఠక దేవుళ్ళకు అక్షర సుమాంజలి...

ప్రస్తుత సమకాలీన సమాజంలో ఆధునిక పోకడలు, విభిన్న పాశ్చాత్య సంస్కృతులతో ఆర్థిక అసమానతలు పెరిగాయి. దీనిలో భాగంగా పత్రికలు, పాత్రికేయులు, మీడియా పాత్ర బాగా పెరిగింది. గ్రామీణ స్థాయి నుంచి మెట్రో పాలిటన్ సిటీల స్థాయి వరకు ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియా ప్రభావం వైపైలా ఆవరించింది. ఈ పరిస్థితిని పసి గట్టిన కార్పొరేట్ శక్తులు యావత్ మీడియాను తమ గుప్పిట్లో తీసుకుని ప్రజల పక్షం వహించాల్సింది పోయి కొత్త భాష్యం పలుకుతూ ఉన్నాయి. రాజకీయ పార్టీల అండతో పలానా పత్రిక పలానా పార్టీది అనే స్థాయికి వచ్చే శాయి. అధికారులు పట్టించుకోక పోయినా, పాలకులు నిర్లక్ష్యం చేసినా తమ వెనుకు మీడియా ఉందని, ఫలానా ప్రత్రిక ప్రజా సమస్యలను ప్రతి బింభిస్తుందని, తమ తరపున అధికారులను, పాలకులను నిలదీస్తుందని ప్రజలు గర్వంగా చెప్పుకునే పరిస్థితి లేదనేది జగమెరిగిన సత్యం. రాష్ట్ర విభజనతో ఏర్పడిన ప్రత్యేక పరిస్థితులు, కొత్త రాజధాని నిర్మాణం, భూ సేకరణ, ఉపాధి అన్వేషణ వంటి అంశాలు తెరమీదికి వచ్చాయి. ఈ క్రమంలో రాజధాని నిర్మాణం, నూతన రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న హడావుడితో ప్రజా ప్రతినిధులు, అధికారులు ఊపిరి సలపలేని పని ఒత్తిడిలో సతమతమవుతున్నారు. దీంతో రోజు రోజుకూ ప్రజలు, పాలకులు, అధికారుల మధ్య సమన్వయం కొరవడుతోంది. ఫలితంగా ప్రజల్లో అపోహలు, భయాలు పెరుగుతున్నాయి. రాజధానికి భూములు ఇచ్చిన రైతులు, అస్సైన్డ్, సీలింగ్, లంక భూముల రైతులు తమకు మేలు జరుగుతుందో, కీడు జరుగుతుందో, అధికారులు, పాలకులు రానున్న రోజులలో ప్రజలను పట్టించు కుంటారో లేదో అనే అనుమానాలతో వారు సతమతమవుతున్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న ఉద్యమాలు, పోరాటాలు ఆయా పార్టీల ప్రచారాలు, ప్రయోజనాల కోసమా, ప్రజల ప్రయోజనాల కోసమా అనే అనుమానాలూ ఈ ప్రాంత ప్రజలకు లేకపోలేదు. ఈ నేపథ్యంలో పాలకులు, ప్రజలకు, పార్టీలకు మధ్య వారధిలా నిలుస్తూ.. అందరి అనుమానాలను నివృత్తి చేస్తూ, అందరి ప్రశ్నలకు జవాబు ఇవ్వగలిగే ఓ మీడియా రాజధాని ప్రజల కోసం కావాలని 'రాజధాని వార్తలు' మేనేజ్ మెంట్ భావించింది. అందుకే రాజధాని ప్రాంతంలోని ప్రజలు, అధికారులు,ప్రజాప్రతినిధులు, ఎవరు, ఏమి చేస్తున్నారు?, ఎవరు ఏమి కోరుకుంటున్నారు?, రాజధాని అభివృద్ధిలో ఎవరు ఎలాంటి బాధ్యతలు నిర్వహిస్తునారు?, రాజధానిలోని 29 గ్రామాలతో పాటు పరిసరాలలోని మండలాలు, పట్టణాల స్థితిగతులు గురించి సమగ్ర సమాచారాన్ని అందించాలనే బృహత్తర లక్ష్యంతో 'రాజధానివార్తలు' వార పత్రిక మీ ముందుకు వచ్చింది. ఇది రాజధాని ప్రాంతంలోని అన్నివర్గాల ప్రజల అక్షర ఆయుధంగా ఉంటుందని సగర్వంగా తెలియజేస్తున్నాం.

మీ
మేనేజింగ్ ఎడిటర్
రాజధాని వార్తలు, రాజధాని ప్రాంతం
రాయపూడి, గుంటూరు జిల్లా

# హరిత.. రాజధాని

- అక్టోబర్ 22న పది లక్షల మొక్కలు నాటేందుకు సీఎం ఆదేశాలు
- సామాజిక, అటవీశాఖల పర్యవేక్షణ లో నర్సరీలు ఏర్పాటు
- రాజధానిలో ఉపాధి, ఉద్యోగాలకు అవకాశాలు
- బహుళ అంతస్తుల కంటే ముందే ఉద్యానవనాలు




**ఆర్వి, ప్రతినిధి :** నవ్యాంధ్ర రాజధాని సీడ్ క్యాపిటల్ నిర్మాణానికి అక్టోబర్ 22న సీఎం చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేయనున్న విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీతో పాటు సింగ్‌పూర్, జపాన్ ప్రధానులు హాజరు కానున్నారు. ఈ సందర్భంలో ప్రతి ఒక్కరూ, ప్రధానంగా పాఠశాలల విద్యార్థులు ప్రతి ఒక్కరూ కనీసం నాలుగు మొక్కలు నాటి వాటిని పెంచేలా సీఎం చంద్రబాబు ఆలోచనలు చేస్తున్నారు. ఈ మేరకు రాజధాని ప్రాంతంలో మొక్కలు పెంచేందుకు నర్సరీలు ఏర్పాటు చేయాలని సీఎం ఇప్పటికే ఫారెస్ట్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సుమారు 350 ఎకరాలలో నర్సరీలు పెంచేందుకు సీఎం ఇచ్చిన అనుమతుల మేరకు సామాజిక, అటవీ శాఖల అధికారులు ఆఘంవేంఘాల మీద నర్సరీలు పెంచేం దుకు ఏర్పాట్లు ము మ్మ రం చేశారు. రాజధాని ప్రాంతం లోని 29 గ్రామాల్లో కనీసం 20 నర్సరీలను పెంచి రాజధాని ప్రజలకు ఉపాధి,ఉద్యోగ అవకాశాలు కల్పించాలనేది ప్రభుత్వ సంకల్పం. దీనిలో భాగంగా నర్సరీల ఏర్పాటుకు అనువైన భూములను అట వీ శాఖ అధికారులు గుర్తిం చడం, వాటికి సిఆర్‌డీఏ అధికారులు అనుమ తులు ఇవ్వడం జరిగిపోయింది. అటవీశాఖ మొదలుపెట్టిన నర్సరీల ఏర్పాటు పనులను ఆ శాఖ ఉన్నతాధికారులు అటవీశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అశ్వనీకుమార్ పరీడా, ఏపీసీసీఫ్ అధికారి రమేష్ జి. కలగాడ్గి రెండు పర్యాయాలు సందర్శించి, పరిశీలించి సిబ్బందికి సూచనలు చేసి వెళ్ళారు.

ఈ నేపథ్యంలో తాడేపల్లి మండలంలోని పెనుమాక, మంగళగిరి మండలంలోని కిష్టాయపాలెం,తుళ్ళూరు మం డలంలోని మందడం, మల్కాపురం, వెలగపూడి, లింగాయపాలెం, రాయపూడి, అనంతవరం, నెక్కల్లు గ్రామాలలో నర్సరీల ఏర్పాటు పనులు వేగం పుంజుకున్నాయి.

వెలగపూడి, లింగాయపాలెం, అనంతవరం, నెక్కల్లు గ్రామాలలో సుమారు 20 వేల మొక్కలు దిగుమతి అయ్యాయి. మరో వారం రోజులలో 10 లక్ష మొక్కలు ఆయా నర్సరీలకు చేరే అవకాశం ఉందని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు. నెక్కల్లు, మందడం, రాయపూడి, మల్కాపురం, గ్రామాలలో నర్సరీల ఏర్పాటు పనులు తుది దశకు చేరుకోగా, అబ్బురాజు పాలెం, బోరుపాలెం గ్రామాలలో నర్సరీల ఏర్పాటుకు భూ సేకరణ కార్యక్రమాలు జరుగుతున్నాయని వారంటున్నారు.

### సమన్వయంతో ముందడుగు



రాజధాని ప్రాంతంలో ముందుగా ప్రభుత్వం అటవీశాఖకు భూములు అప్పగించింది. పర్యావరణంతో పాటు అందమైన రాజధాని నిర్మాణంలో పచ్చదనం ప్రాముఖ్యతను, మొక్కల పెంపకం అవసరాన్ని జాతీయ ఉద్యమ స్థాయికి సీఎం చంద్రబాబు తీసుకు వెళుతున్నారు. దీనిలో ప్రతి ఒక్కరూ భాగ స్వాములు కావాలి. మొక్కలు నాటడంతో పాటు వాటిని జాగ్రత్తగా పెంచాలనే నినాదాన్ని ప్రజలలోకి తీసుకువెళ్ళడం అందరి బాధ్యతగా స్వీకరించాలి.

**రమేష్ జి.కలగాడ్గి, ఏపి పిసిసిఎఫ్**

### ఆకుపచ్చని లోకంలా..



ఆకు పచ్చని లోకంలాంటి నవ్యరాజధాని సీఎం చంద్రబాబు నాయుడు మానస పుత్రిక. ఈ రాజధానిలో బహుళ అంతస్థుల కంటే ముందే అందమైన ఉద్యానవనాలు రావాలని, అందమైన పర్యావరణం ఉండాలని సీఎం సంకల్పం. దీంతో పాటు పేదలకు ఉపాధి అవకాశాలు మెరుగు పడాలని సీఎం కోరు కుంటున్నారు. ఆయన ఆశయం నెరవేర్చేందుకు అటవీశాక చిత్తశుద్ధితో కష్ట పడుతోంది. ఉపాధి కలించే దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం.

**అశ్వనీకుమార్ పరీడా, అటవీశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ**

### రాజధానికి మొక్కల దిగుమతి



సీడ్ క్యాపిటల్ శంకుస్థాపన నేపథ్యంలో పది లక్షల మొక్కలు నాటాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న నేపథ్యంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాలో ఉన్న ప్రభుత్వం నర్సరీల నుంచి రాజధాని ప్రాంతానికి మొక్కలు తరలించడం జరుగుతుంది. వీటి పర్యవేక్షణ కోసం అన్ని విధాల రక్షణ చర్యలు చేపడుతున్నాం. రెండు వారాలలో నర్సరీలు మొక్కలతో నిండినపోతాయని భావిస్తున్నాం.

**కె.లోహితాశ్యుడు, టెరిటోరియల్ ఫారెస్ట్ డీఎఫ్‌వో**

### ప్రతి హైస్కూల్‌లో 10 వేల మొక్కలు



నర్సరీలలో మొక్కలు పెంచడంతో పాటు ప్రతి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 10 వేల మొక్కలు పెంచాలనే లక్ష్యాన్ని అటవీశాఖ తీసుకుంది. ఈ మేరకు రాజధాని ప్రాంతంలోని పాఠశాలలను గుర్తించాం. విద్యార్థులకు పారిశుధ్యం పర్యావరణం పరిరక్షణపై అవగాహన కల్పించేలా కార్యాచరణ ప్రణాళిలకు చేస్తున్నాం. ముందుగా రాజధాని గ్రామాలలోని పాఠశాలలో ప్రయోగాత్మకంగా చిన్న నర్సరీలు ఏర్పాటు చేసి తర్వాత జిల్లాలోని అన్నీ పాఠశాలల్లో ప్రవేశపెడతాం.

**జి.నాగేశ్వరరావు, సోషల్ ఫారెస్ట్ డీఎఫ్‌వో**

## సమాచారం...

### ఏటీఎం కార్డు పోయిందా..!



ప్రయాణంలోనో, మరో చోటో మీ ఏటీఎం కార్డు పోయిందా? ఇటువంటి సందర్భాల్లో మీకు సేవలు అందించేందుకు ప్రతి బ్యాంక్ ఒక టోల్ ఫ్రీ నంబరును ఏర్పాటు చేసింది. ఇవి 24 గంటలూ అందుబాటులో ఉంటాయి. ఏటీఎం కార్డు పోయిన వెంటనే ఆ నంబరుకు ఫోన్ చేసి మీ ఖాతా నంబరు, వివరాలు తెలియజేస్తే లావాదేవీలను వెంటనే నిలిపివేస్తారు.

| బ్యాంక్ పేరు | టోల్ ఫ్రీ నంబరు | బ్యాంక్ పేరు | టోల్ ఫ్రీ నంబరు |
|---|---|---|---|
| ఎస్‌బీఐ | 1800112211 | కెనరాబ్యాంక్ | 18004250081 |
| ఎస్‌బీహె | 18004251825 | ఐసీఐసీఐ బ్యాంక్ | 1800224848 |
| కరూర్ వైశ్యా బ్యాంక్ | 18802001918 | బ్యాంక్ ఆఫ్ ఇండియా | 1800220229 |
| ఆంధ్రాబ్యాంక్ | 18004252910 | ఐఎన్‌జీ వైశ్యా బ్యాంక్ | 18004259900 |

# తుళ్ళూరు సిఆర్‌డిఎ

(మొదటి పేజీ తరువాయి)

కోసం రూ 2500 పింఛన్ ఇచ్చేలా ప్రభుత్వం రాజధాని సీడ్ కాపిటల్ ఏరియాలతో పాటు మండల కేంద్రం తుళ్ళూరులో సిఆర్‌డిఏ కార్యాలయాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. భూ సమీకరణతో సమాంతరంగా ఆయా కార్యక్రమాలను నిర్వహిస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. సమీకరణలో భాగంగా ఇప్పటి వరకు 29 గ్రామాలలో 34467.57 ఎకరాలను సేకరించిందన్నారు. వివిధ కారణాల వల్ల కేవలం 2508 ఎకరాల భూమి సమీకరణ మాత్రం చేయలేకపోయామని వివరించారు. ఇదే క్రమంలో రూ. 2500 పింఛన్ రెండో విడత పంపిణీకి ఏర్పాట్లు జరుగుతున్నాయని, సీఆర్‌డీఏ పైలట్ ప్రాజెక్టు ద్వారా నైపుణ్య శిక్షణకు వెళ్ళిన మొదటి 30 మందికి వివిధ ప్రాంతాల్లో ఉద్యోగ అవకాశాలు వచ్చాయన్నారు. వారిలో ఇప్పటికే 8 మంది ఉద్యోగాల్లో చేరారని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో తుళ్ళూరు మండలంలో వడ్డమాను, పెదపరిమి, హరిశ్చంద్రపురం గ్రామాలు మినహా మిగిలిన 18 రెవెన్యూ గ్రామాల పరిధిలో భూ సమీకరణ జరిగిందన్నారు.

తుళ్ళూరు మండలంలోని మొత్తం భూమి 34730.64 ఎకరాలు ఉండగా, అందులో పట్టాభూమి 24685.52 ఎకరాలు, దేవాదాయ భూమి 481.22, వక్ఫ్ భూమి 21.71, చెరువులు 1318.93, కొండలు 285.89, ఎస్సైన్డ్ భూములు 999.72, రోడ్లు, కుంటలు, డొంకలు ఇతరములు 7855.68, గ్రామ కంఠం 366.50 ఎకరాలు ఉన్నాయని ఆయన వివరించారు.

# ఇసుకలో ఇరుకు విషయాలు

(మొదటి పేజీ తరువాయి)

వన్‌వే బిల్లుమీద ఎన్ని ట్రిప్పులైన తిరుగుతూ, మైనింగ్ అధికారుల కళ్ళు కప్పి మాఫియా అక్రమ రవాణా చేస్తూనే వున్నారు.అదేమని మైనింగ్ అధికారులను వివరణ అడుగుతుంటే సిబ్బంది కొరతని చెబడం పరిపాటిగా మారింది.ప్రభుత్వానికి చెందాల్సిన కోట్ల రూపాయలు ఆదాయం బ్లాక్‌మనీగా మారిపోతుంది. ఆర్థిక కష్టాల భారంతో ప్రభుత్వం పీకల్లోతులో ఉండగా, ఇటువంటి ఆక్రమాలకు అడ్డుకట్టవేసేవారెవరు? తుళ్ళూరు మండలంలో ప్రధాన ఇసుక రీచ్‌లలో గతవారం నుండి ట్రాక్టర్ల యజమానులు ఇసుక తోలడం ఆపేసారు. బోరుపాలెం ప్రధాన రీచ్ నుండి రోజుకు సుమారు 5 వందల లారీలకు సుమారు 4 వందల ట్రాక్టర్ల ద్వారా డి.డి.ల ఆధారంతో ఇసుక రవాణా జరుగుతుంది. రోడ్డు పాడై పోవడంతో ట్రాక్టర్ల ద్వారా ఇసుక తోలడం ఆపేసారు. ఇదే అదనుగా అనధికార ఇసుక రీచ్‌ల నుండి పలు గ్రామాలకు చెందిన ట్రాక్టర్‌లు అక్రమంగా ఇసుక తోలుతున్నట్లు సమాచారం. ట్రాక్టర్ ఇసుక కొనుగోలు కు చెల్లించాల్సిన డిడి రూ 2025 వుండగా అక్రమంగా రూ 4 వేలకు తోలుతున్నారు. ఈ విషయం రెవిన్యూ ,మైనింగ్ అధికారులకు తెలియదా అని ప్రజలు విమర్శిస్తున్నారు.. ఇదే విషయాన్ని ట్రాక్టర్ల యూనియన్ అధ్యక్షులు రావెల హనుమంతురావుని వివరణ అడగ్గా ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా ఇసుక తోలుతున్న మాట వాస్తవమేనని ట్రాక్టర్ల నెంబర్లు, ఎవరి ట్రాక్టర్లు అనేది తెలిసిన నాయకులు, అధికారులే చూచి, చూడనట్లు ఉంటున్నారన్నారు. ఒక్కొక్క ట్రాక్టర్‌కు రోడ్ టాక్స్ రూ. 2000 కడుతున్నామని, 2025కు డిడి ఉన్న వారికే ఇసుక తోలుతున్నామని, అక్రమంగా రూ. 4000/- ట్రాక్టర్ల ఇసుక పోస్తున్నారని ప్రభుత్వం నిర్ణయించిన డిడిలకు ఇసుక ఆపుతున్నారన్నారు. డంపింగ్ చేసేటప్పుడు ఒక్కోట్రాక్టరుకు ట్రిప్పుకు 250/- ఇవ్వాలి. కాని 120/- మాత్రమే ఇస్తారని చెప్పారు. అధికారులను ఇదేమిటని అడగ్గా భోజనాల ఖర్చులకని, లెక్కలు చెబుతున్నారన్నారు.

ఒక్కొక్క ట్రాక్టరుకు కనీసం డ్రైవర్ జీతం కూడా రావట్లేదని చెప్పారు. ప్రభుత్వ మైనింగ్ అధికారులను మరింత సిబ్బందిని ఇచ్చి అక్రమ ఇసుక రవాణాకు అడ్డు కట్ట వేయకపోతే ప్రభుత్వానికి తీరని నష్టం వస్తుందని ప్రజలు వాపోతున్నారు.

# రాజధానిలో ట్రాఫిక్ పాట్లు



తుళ్ళూరు : రాజధాని ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విజయవాడ నుంచి తుళ్లూరుకు వచ్చేందుకు నానా పాట్లు పడాల్సి వస్తోంది. రోడ్లు ఇరుగ్గా ఉండడంతో పాటు రోడ్డు వెడల్పు పనులు నిర్వహిస్తుండడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. భారీ వాహనాలు ఎదురెదురుగా వస్తే గంటల కొద్దీ ట్రాఫిక్ నిలిచిపోయే పరిస్థితి నెలకొంది. ఇన్నాళ్లు చిన్న గ్రామాలుగా ఉన్న తుళ్లూరు, రాయపూడి మందడం, పెనుమాక, ఉండవల్లి తదితర ప్రాంతాలకు రాజధాని ప్రకటనతో రద్దీ పెరిగింది. ఇతర ప్రాంతాల ప్రజలు ఈ గ్రామాలకు రాకపోకలు సాగించడంతో ట్రాఫిక్ పెరుగుతోంది. దీనికి తోడు అధికారుల రాకపోకలు, మౌలిక సౌకర్యాల కల్పనలో భాగంగా వివిధ ప్రభుత్వ శాఖల సిబ్బంది వచ్చి వెళుతుండడంతో రోజురోజుకూ గ్రామాలకు జనాల తాకిడి ఎక్కువైంది. ఈ పరిస్థితుల్లో ఉండవల్లి సెంటర్, పెనుమాక బొడ్డురాయి సెంటర్, మందడం మెయిన్ సెంటర్, రాయపూడి నిమ్మకాయల మార్కెట్ సెంటర్, తుళ్లూరు లైబ్రరీ సెంటర్‌లో ట్రాఫిక్ గంటలసేపు నిలిచిపోతోంది. ప్రభుత్వం ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం చూపాలని రాజధాని ప్రజలు కోరుతున్నారు.

## మక్కా ఘటనతో రాజధాని దిగ్భ్రాంతి

**ఆర్వి తుళ్ళూరు ప్రతినిధి:** ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రాలలో ఒకటైన మక్కా సజీదు ఘటనతో ప్రపంచ మానవాళి దిగ్భ్రాంతి కి లోనైన విషయం తెలిసిందే.ఈనేపథ్యంలో రాజధాని గ్రామాలలో అత్యంత పవిత్రంగా ముస్లింలు బక్రీదు పండుగ జరుపుకుంటున్న వేళ మక్కా ఘటన వెలుగు చూడటంతో ముస్లింలు తీవ్ర మనో వేదనకు గురయ్యారు. కనీ వినీ ఎరుగుని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదని మత పెద్దలు ప్రార్ధనలు చేశారు. ఈసందర్భంగా పలు మజీదులలో మౌనం వహించి నిరసనలు తెలిపారు.మృతుల ఆత్మలకు వారి కుటుంబాలకు భగవంతుడు శాంతి ప్రసాదించాలని వారు వేడుకున్నారు.

## హైలెట్స్

(మొదటి పేజీ తరువాయి)

**రాయబారి గోపీనాధ్ పిళ్లై బాబును అమరావతి రాజధాని నిర్మాతగా సదస్సుకు పరిచయం చేశారు.**

- **సదస్సులో ఆంధ్రప్రదేశ్‌లో సంస్థలకు కావలసిన సహజ మానవ వనరుల బలాన్ని సదస్సుకు వివరించారు. తర్వాత ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సౌత్ ఏషియా సదస్సుకు ఏ.పి. తరుపున దక్షిణాసియా వాసులకు ఆంధ్రప్రదేశ్ స్వాగతం పలుకుతుందని తెలిపారు.**
- **ఆంధ్రప్రదేశ్ 15 నెలల పసికందు అని, సంరంక్షించి పెంచి పెద్ద చేయాల్సిన బాధ్యత మాపై ఉందని చెప్పారు.**
- **2050 నాటికి ప్రపంచంలో భారత్, అమెరికా, చైనాల ప్రబల ఆర్థిక శక్తులుగా తయారవుతాయని తెలిపారు.**
- **వాణిజ్యానికి అనుకూలమైన రెండో రాష్ట్రంగా ఏ.పి. ఉందని తెలిపారు.**
- **రాజధాని నిర్మాణంలో సింగపూర్ భాగస్వామ్యాన్ని బాబు ఆశించారు.**
- **కృష్ణా, గోదావరి నదుల అనుసంధానం రాష్ట్ర అభివృద్ధికి శుభసూచకములు.**

# ఏపీలో ప్రపంచ రాజధాని నిర్మాణమే లక్ష్యం

- ఏపీ సీఎం చంద్రబాబు
- ఏపీపై ప్రపంచం చూపు



**ఆర్వి,రాజధాని ప్రతినిధి :** చూడు ఒక వైపే చూడు అనే డైలాగులు బావమరిది బాలయ్యబాబు చెబితే ప్రపంచం అంతా నేడు బావ ఏపీ సీఎం చంద్రబాబు వైపు చూస్తుంది.అలుపెరగని అవిశ్రాంత సీఎంగా దేశ ప్రజలు మరచిపోలేని ముద్రవేసిన చంద్రబాబు ఆవశేష ఆంధ్ర ప్రదేశ్ కు కొత్త సొబగులు దిద్దడంతో పాటు ప్రతి ష్టాత్మక ప్రపంచ స్థాయి రాజధాని నిర్మాణ బాధ్యతలను భుజాన వేసుకున్నారు.ఈ మేరకు దేశ విదేశాలు పర్యటిస్తూ,వ్యాపార ,వాణిజ్య సంస్థలను నవ్యాంధ్రకు ఆహ్వానం పలుకుతూ ఒక్క యువకుడు కూడా ఉన్నత ఉద్యోగాల కోసం రాష్ట్రం విడిచి వెళ్ల కుండా ఇక్కడే కార్పోరేట్ స్థాయి పరిశ్రమలకు ప్రపంచ మార్కెట్‌ను ఏర్పాటు చేస్తానని తెలుగింటి తల్లులకు బరోసా ఇస్తున్నారు. నదుల అనుసంధానం,పచ్చని పర్యావరణం అభివృద్ధి వంటి కార్యక్రమాలను ఉద్యమంలా సాగిస్తూ ముందుగు వెళుతున్నారు.సీఎం వాణి,ఆయన బాణీ పై

'ఆర్వి కామెంట్...నోట్' : ఎన్నికల హామీలు నెరవేర్చేందుకే సీఎం పదవికాదు,బావి తరాలకు భవిషత్ నిచ్చేబాధ్యతను తీసుకున్నాను.రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతుల త్యాగాలు మరిచి పోను.వారందరిని రాజధానిలో భాగ స్వాములను చేసి కోటీశ్వరులను చేస్తాను.వారి ఆస్తులకు ట్రస్టీలా పని చేస్తాను.నిరుపేదల కు సంక్షేమ పథకాలు,యువతలో ఉద్యోగ బరోసా,టూరిస్ట్ రాజధాని, పెట్టుబడిదారులకు పూర్తి భద్రత,వారికి అవసరమైన వనరుల సమకూరుస్తాం. సింగపూర్, జపాన్ వంటి దేశాల సాంకేతిక పరిజ్ఞానంతో నూతన ఆంధ్రపదేశ్‌ను అపూరూపంగా నిర్మిస్తాం.

# కృష్ణానదికి పొంచి ఉన్న ప్రమాదాలు



**నదిలో మేటవేస్తున్న లంకలతో కనుమరుగు కానున్న గ్రామాలు**

**నదీ ప్రవాహానికి అడ్డుగా మారుతున్న ఇసుక దిబ్బలు**

**రోజురోజుకూ విరిగి పడుతున్న నది ఒడ్డు**

**మరమ్మతులు లేక బలహీనపడుతున్న కరకట్టలు**

**ఆందోళనలో తుళ్ళూరు మండల ప్రజలు**

**తుళ్లూరు– ఆర్‌వి ప్రతినిధి :** ఊళ్లు ఖాళీ చేసి లంకల్లో జీవించే రోజులు వస్తాయేమోనని తుళ్ళూరు మండలంలోని కృష్ణానది కరకట్ట వెంబడి అనేక గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం కృష్ణానది పరిస్థితిని గమనిస్తున్న ఎవరికైనా ఈ అనుమానం కలగక మానదు. రోజురోజుకూ విరిగి పడుతున్న నది ఒడ్డు, దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని కరకట్ట, నదిలో వందల ఎకరాల్లో మేటవేస్తున్న ఇసుక దిబ్బలు, లంక మైదానాల ప్రజలు భయాలు నిజం చేసేలా కనపడుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించి ముంపు నివారణకు చర్యలు తీసుకోవలసిన ప్రభుత్వం వేలాది ఎకరాల లంక భూములను లీజులకు ఇస్తోంది. రిసార్టులు, స్విమ్మింగ్ పూల్స్‌ను నదీ ప్రవాహానికి అడ్డంగా నిర్మించుకునేందుకు అడ్డదిడ్డంగా అనుమతులు ఇస్తోంది.

వేలాది ఎకరాల్లో ఉద్యాన పంటలు, సుబాబులు, సరివి చెట్ల పెంపకాలకు అనుమతులు ఇచ్చి నది ప్రవాహానికి అడ్డుకట్టలు వేస్తోంది. దీంతో నదిలో వచ్చే వరద ప్రవాహం అదుపు తప్పుతోంది. దాని ప్రభావంతో నది ఒడ్డు కోసుకుపోతోంది. కనీసం నది ఒడ్డు నేడు ఎకరం తేడాతో నదీ ప్రవాహం జరుగు తోందంటే దీని ప్రభావం ఎంత ప్రమాద కరంగా ఉందో తేటతెల్లమవుతోంది. అయినా ఇరిగేషన్ అధికారులు చోద్యం చూస్తున్నారు. అధికారుల వ్యవహరిస్తున్న తీరు విమర్శలకు తావిస్తోంది. నది మధ్యలో లంకలను ఖాళీ చేయించాలని కేంద్ర ప్రభుత్వం చెబుతుంటే మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం లంక గ్రామాల్లో నివసించే వారికి ఏకంగా పక్కాగృహాలను కట్టిస్తోంది. వ్యవసాయానికి అనువుగా ఉండే లంక భూములను ఎస్సీ, ఎస్టీ సొసైటీలకు ఇచ్చి నిరుపేదలకు సాగుభూమి ఇవ్వడం వరకు ఆహ్వానించదగిన అంశమే అయినా లంక భూముల్లో నిర్మాణాలు జరపడం వల్ల గ్రామాలకు ముప్పు ఏర్పడుతుంది. ఎగువ భాగంలో ఎక్కడ వాన పడినా కృష్ణానదిలో ఏమాత్రం వరద వచ్చినా దిగువ ప్రాంతం వారు వణికిపోతున్నారు. నదీ ప్రవాహం దారి మళ్లుతోందని, ఏదో ఒకరోజు వరద నీటిఉధృతికి నదీ ప్రవాహ గ్రామాలన్నీ నదిలో మునిగిపోవడం ఖాయమని మండల ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

**ఇసుకు దిబ్బలు తొలగించాలి**

నది ఒడ్డున మేట వేస్తున్న ఇసుక దిబ్బలను మైనింగ్ శాఖ ఆధ్వర్యంలో తొలగించి నదీ ప్రవాహం సక్రమంగా సాగేలా చేయాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు. లంకల్లో ఉద్యాన తోటల పెంపకాలను నిలుపుదల చేయాలని కోరు తున్నారు. నదీ ప్రవాహానికి అడ్డుగా నిర్మించే కట్టడాలు, భవనాలు, హోటళ్లు, రిసార్టులకు అనుమతులు నిలుపుదల చేయాలని, ఒడ్డు విరిగిపడకుండా బలహీనమైన ప్రాంతాల్లో రివర్‌వాల్‌లు నిర్మించాలని కోరుతున్నారు. నదీ ప్రవాహం ఒడ్డువైపునకు రాకుండా పెద్దపెద్ద బండరాళ్లతో గ్రైన్‌లు నిర్మించాలంటున్నారు. కరకట్టను అభివృద్ధిపరిచి ఎలాంటి వరద ఉధృతులైనా, విపత్తులనైనా తట్టుకోవడానికి బలపరచాలని కోరుతున్నారు.

**ఆందోళన కలిగిస్తున్న కరకట్ట**

కరకట్ట బలహీనపడడం నదీ ప్రవాహ గ్రామ ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. గతంలో ఒకసారి వర్షాలు పడకుండా పదిగ్రామాలు ముంపునకు గురైన ఘటనతో ఏటా వర్షాకాల వచ్చిందంటే ప్రజలు హడలిపోతున్నారు. కరకట్ట బలహీన పడడం, పలుచోట్ల గండ్లు పడడంతో ఎప్పుడు ప్రమాదం ముంచుకొస్తుందోనన్న భయం వారిని వెంటాడుతోంది. అధికారులు సైతం కరకట్టకు గండిపడిందని ధ్రువీకరించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం కరకట్ట అభివృద్ధికి అంచనాలు తయారుచేసింది. సీతానగరం నుంచి వైకుంఠపురం వరకు సుమారు 22 కిలోమీటర్ల పొడవునా కరకట్ట నిర్మాణానికి ప్రణాళిక రచించింది. కరకదుర్గమ్మ వారధి నుండి రేపల్లె వరకు నిర్మించిన కరకట్ట తరహాలోనే పది మీటర్ల వెడుల్పు, 7 మీటర్ల తారురోడ్డు నిర్మిస్తామని ప్రతిపాదనలో పేర్కొంది.

అనంతరం ఆ ఊసే లేదు. ఇంతటి ప్రమాదకర పరిస్థితులు ఉన్న ప్రాంతంలోనే రాజధాని నిర్మాణాన్ని తల పెట్టింది. సింగపూర్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆగమేఘాల మీద మౌలిక వసతులు, భవన నిర్మాణాలకు ప్రణాళికలు వేస్తోంది. కానీ ఈ ప్రాంతానికి వరదముంపు ప్రమాదం పొంచి ఉందన్న విషయాన్ని విస్మరిస్తోంది. ఈ పరిస్థితుల్లో వరదలు వచ్చినా, లేక వరద ఉధృతికి కరకట్ట తెగినా భారీ నష్టం జరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో తెలుగుదేశం ప్రభుత్వమైనా కరకట్ట మరమ్మతులకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**అనుమతులు రావాల్సి ఉంది**

కరకట్ట అభివృద్ధికి ప్రభుత్వం నుంచి అనుమతులు రావాల్సి ఉందని ఇరిగేషన్ ఈఈ వెంకటేశ్వరరావు చెప్పారు. కరకట్ట వెంబడి రైతుల సహకారం లేనందు వల్లే అంచనాలు సిద్ధం చేయడానికి ఆలస్యమైందన్నారు. పక్కాగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని, నిధులు విడుదలైతే పనులు ప్రారంభిస్తామని ఆయన తెలిపారు.

### ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని..



ఒక ఏడాది వర్షం పడలేదు కదా.. వరద ఏమిటి అని నవ్వుకున్నాం. చినుకు పడకుండా నట్టేట మునిగిపోయాం. పడవలు, వలలు అన్నీ కొట్టుకుపోయాయి. వరద దెబ్బకు కరకట్ట పూర్తిగా దెబ్బతినిపోయింది. బాగు చేయకపోతే చిన్న వానొచ్చినా కరకట్ట నిలబడే పరిస్థితి లేదు.

**– కోలా విశ్వనాథం, రాయపూడి లంకవాసి**

### పనులు ఎప్పుడో చేస్తామన్నారు



మళ్లీ వర్షాకాలం వచ్చింది. కరకట్ట పనులు మొదలు పెట్టలేదు. ఎప్పుడో కరకట్ట పనులు చేస్తున్నామని అధికారులు వచ్చి కొలతలు తీసుకుని వెళ్లారు. ఇప్పటివరకు పత్తాలేరు. కరకట్టకు మరమ్మతులు చేయకపోతే దేవుడు కూడా మమ్మల్ని కాపాడలేడు.

**ధర్నాడి వెంకటేశ్వర్లు, అబ్బురాజుపాలెం గ్రామస్తుడు**

### అధికారుల తీరు మారాలి



గతంలో అనేకసార్లు ప్రమాదాలను ప్రత్యక్షంగా చూసినా అధికారుల తీరులో మార్పు రావడం లేదు. కరకట్ట అభివృద్ధిలో అలసత్వం పనికిరాదు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కరకట్ట పనులు ప్రారంభించాలి.

**– పీ జోజి, యుద్దండరాయ పాలెం**


'రాజధానివార్తలు' మేనేజ్‌మెంట్, సిబ్బందికి హార్దిక శుభాకాంక్షలు

తొండెపు మల్లిఖార్జునరావు

సెల్ : 9966444209
9492436889
08645-244736





శ్రీ సాయిదుర్గా క్యాటరింగ్ సర్వీస్

కొత్తూరు, తుళ్ళూరు

మా వద్ద ఆర్డర్లపై వెజ్ & నాన్‌వెజ్
అన్నివేళలా భోజనం తయారుచేసి ఇవ్వబడును.

స్వీట్ & హాట్ కూడా ఆర్డర్లపై అన్నివేళలా చేయబడును.



నవ్యాంధ్ర సీడ్ కాపిటల్ ప్రాంతంలో ప్రప్రథమంగా నిర్మించిన 'రాజధానివార్తలు' వారపత్రిక ప్రారంభోత్సవంసందర్భంగా మేనేజ్‌మెంట్ మరియు సిబ్బందికి హార్దిక శుభాకాంక్షలు.

'రాజధానివార్తలు' వారపత్రిక ప్రారంభోత్సవానికి రాయపూడి విచ్చేయుచున్న అతిథులకు స్వాగతం సుస్వాగతం



రాజధాని వార్తలు

మొహమ్మద్ రఫీ

రాయపూడి , తుళ్ళూరు మండలం,
గుంటూరు జిల్లా
9848748303



నవ్యాంధ్ర సీడ్ కాపిటల్ ప్రాంతంలో ప్రప్రథమంగా నిర్మించిన 'రాజధానివార్తలు' వారపత్రిక ప్రారంభోత్సవం సందర్భంగా మేనేజ్‌మెంట్ మరియు సిబ్బందికి హార్దిక శుభాకాంక్షలు. దినదిన ప్రవర్ధమానంగా 'రాజధానివార్తలు' వారపత్రిక అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ...



రాజధాని వార్తలు

శ్రీ నాయుడు గోపి

గంగోత్రి (సాంస్కృతిక సంస్థ)
పెదకాకాని,
గుంటూరు జిల్లా


# సిఆర్‌డిఏ పరిధిలో రెండు జిల్లాల్లో 58 మండలాలు

## విజిటీఎం ఉడా పరిధిలో గ్రామాలన్నీ విలీనం

**తుళ్లూరు– ఆర్‌వి ప్రతినిధి :** సిఆర్‌డిఏ బిల్లుకు గవర్నర్ ఆమోదం తెలిపారు. దీంతో కృష్ణా, గుంటూరు జిల్లాల పరిధిలో 7,068 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో 58 మండలాల పరిధిలో పలు గ్రామాలు సిఆర్‌డిఏ పరిధిలోకి వచ్చాయి. ఈ మేరకు ప్రభుత్వం జిఓ ఎంఎస్ నెంబరు 252 నుండి 257 వరకూ జిఓలు విడుదల చేసింది. గతంలో విజిటిఎం ఉడా పరిధిలో ఉన్న గ్రామాలన్నింటినీ పూర్తిగా సిఆర్‌డిఏ పరిధిలోకి తీసుకొచ్చింది. కృష్ణాజిల్లాలో 15 మండలాలు, గుంటూరు జిల్లాలో 16 మండలాలు పూర్తిగా సిఆర్‌డిఏలో ఉండగా మిగిలిన మండలాల్లో కొన్ని గ్రామాలు వచ్చి చేరాయి. గతంలో ఉడా పరిధిలో ఉన్న గ్రామాలన్నింటినీ దీనికిందికు చేరారు. సిఆర్‌డిఏ పరిధిలోకి వచ్చిన మండలాల్లో కృష్ణాజిల్లాలో విజయవాడ రూరల్, అర్బన్, ఇబ్రహీంపట్నం, పెనమలూరు, గన్నవరం, ఉంగుటూరు, కంకిపాడు, ఉయ్యూరు, పమిడిముక్కల, తోట్లవల్లూరు, పెదపారుపూడి, జి.కొండూరు, ఆగిరిపల్లి, కంచికచర్ల, వీరులపాడు మండలాలు ఉన్నాయి. పెనుగంచిప్రోలులో శనగపాడు, నందిగామలో కంచల, ఐతవరం, సత్యవరం, రాఘవాపురం, అంబారుపేట, కేతవీరునిపాడు, చందాపురం, మునగచర్ల, గురుగంటివారి కండ్రిక, లచ్చపాలెం, అడవిరావులపాడు, లింగాలపాడు, తక్కెళ్లపాడు, పల్లగిరి, మాగల్లు, కొండూరు, రామిరెడ్డిపల్లి, జొన్నలగడ్డ, తొర్రగుడిపాడు, కొణతమాత్మకూరు, దాములూరు, సోమవరం, రుద్రవరం, గొల్లపూడి గ్రామాలు ఉన్నాయి. చందర్లపాడు మండలంలో చింతలపాడు, విభరింతలపాడు, ఏలూరు, కొనాయపాలెం, బ్రహ్మంబొట్లపాలెం, మేడిపాలెం, గుడిమెట్ల, గుడిమెట్లపాలెం, బొబ్బిళ్ళపాడు, మునగాలపల్లె, ముప్పాళ్ళ, తుర్లపాడు, తోటరావులపాడు, పాటెంపాడు, చంద్రపాడు, ఉస్తేపల్లి, కాసరబాద, పొక్కునూరు, కొడవటికల్లు, పున్నవెల్లి, వెలది, పోపూరు గ్రామాలు ఉన్నాయి. మైలవరం మండలంలో తోడుకోడు, కీర్తిరాయనిగూడెం, వెదురు బీడెం, కనిమెర్ల, పర్వతాపురం, తుమ్మలగుంట గన్నవరం, చంద్రాల, మైలవరం, వెల్వడం, గణపవరం, పొందుగల, జంగాలపల్లె, చంద్రగూడెం, సబ్బపాడు గ్రామాలున్నాయి. బాపులపాడు మండలంలో మల్లవల్లి, రేమల్లె, సింగన్నగూడెం, వేలూరు, బాపులపాడు, సేరినం సన్న పాలెం, రంగన్నగూడెం, శోభనాద్రిపురం, కోడూరుపాడు, బంద్రగూడెం, వీరవల్లి, వెంకట్రాజుగూడెం, తిప్పనగుంట, కానుమోలు, ఆరుగొలను, వెంకటాపురం, చిరివాడ,




కొయ్యూరు, బొమ్ములూరు కండ్రిక, దంటగుంట్ల, కాకులపాడు, రామన్నగూడెం, ఓగిరాలు, కురిపిరాల ఉన్నాయి. నూజివీడు మండలంలో హనుమంతునిగూడెం, వెంకటాయపాలెం, అన్నవరం, ముక్కొల్లుపాడు, నూజివీడు, సుంకొల్లు, యనమదల, బత్తులవారి గూడెం, రావిచెర్ల, బూరవంచ, రామన్నగూడెం, మొర్సుపాడు, గొల్లపల్లె, పొలసానపల్లె, జంగంగూడెం, తుక్కులూరు, వేంపాడు, గొల్లపల్లె, మీర్జాపురం, పోతురెడ్డిపల్లె, పల్లెర్లమూడి, మోఖాసా నర్సన్నపాలెం, సీతారాంపురం, మర్రిబందం గ్రామాలు ఉన్నాయి. మొవ్వ మండలంలో పెదసనగట్లు, భట్లపెనుమర్రు, అయ్యంకి, పెదపూడి, యద్దనపూడి, కూచిపూడి, బార్లపూడి, మొవ్వ, గూడపాడు, వేములమడ గ్రామాలున్నాయి. చల్లపల్లిలో చల్లపల్లి, వెలువోలు, నిమ్మగడ్డ, యార్లగడ్డ, వక్కలగడ్డ, పురిటిగడ్డ, లక్ష్మీపురం, చీదిపూడి, నడకుదురు, పాగొలు గ్రామాలు ఉన్నాయి. ఘంటసాల మండలంలో శ్రీకాకుళం, తెలుగురావుపాలెం, కొడాలి, కొత్తపల్లి, చినకళ్లేపల్లి, వేములపల్లి, చిట్టూర్పు, ఘంటసాల, బొల్లపాడు, దేవరకోట, తాడేపల్లి, వెల్లిమల్లిరుద్రవరం గ్రామాలు ఉన్నాయి. పామర్రు మండలంలో రాపర్ల, పామర్రు, పసుమర్రు, రిమ్మనపూడి, కొండిపర్రు, అయినంపూడి, బల్లిపర్రు, జమీగిల్వేపల్లి, కొమరవోలు, పెదమద్దాలి, అడ్డాడ, కురుమద్దాలి, కానుమూరు, ఉరుటూరు, జుజ్జవరం, జమీదగ్గుమిల్లి గ్రామాలున్నాయి. గుడివాడ మండలంలో గుడివాడ రూరల్, చౌటేపల్లి, చిన ఎరుకపాడు, బొమ్ములూరు, గంగాధరపురం, పెదెరుకపాడు, మందపాడు, బిళ్ళపాడు, బేతవోలు, నాగవరప్పాడు, వలివర్తిపాడు, చిలకమూడి, దొండపాడు, లింగవరం, మెరకగూడెం, సీపూడి, తట్టివర్రు, అల్లిదొడ్డి, రామనపూడి, చిరిచింతల, శేరిదింటకుర్రు, సిద్ధాంతం, శెరీవేల్పూరు గ్రామాలు ఉన్నాయి. గుడ్లవల్లేరు మండలంలో శేరీకల్వపూడి, పెజెండ్ర, చిత్రం, అంగలూరు, గుడ్లవల్లేరు, వేముగుంట గ్రామాలున్నాయి. నంది వాడ మండలంలో చేదుర్తిపాడు, జనార్ధనవరం, నూతుల పాడు, శ్రీనివాసాపురం, నందివాడ, పుట్టుగుంట, ఒద్దులమెరక, చినలింగాల, పెదలిం గాల, అరిపిరాల, రామాపురం, తుమ్మలపల్లె గ్రామాలున్నాయి. మోపిదేవి మండలంలో కపతనపల్లె, కొక్కిలిగడ్డ, బొబ్బర్లంక, మోపిదేవి, మోపిదేవిలంక, నాగాయతిప్ప, అన్నవరం, వెంకటాపురం, పెదప్రోలు గ్రామాలు ఉన్నాయి.

# ఘనంగా గణపతి ఉత్సవాలు

**తుళ్లూరు– ఆర్‌వి ప్రతినిధి :** ప్రభుత్వం తుళ్ళూరు మండలాన్ని రాజధాని ప్రాంతంగా ప్రకటించిన తర్వాత వచ్చిన తొలి వినాయక చవితిని ఈ ప్రాంత ప్రజలు ఘనంగా జరుపుకుంటున్నారు. గణపతి నిమజ్జనాలతో గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది. బేతాళ, కోయనృత్యాలతో పాటు, తప్పట్లు, గరగరలు తదితర సంప్రదాయ కళల ప్రదర్శన లు ఆకట్టుకుంటున్నాయి. యువకులు కేరింతలతో బాణ సంచ కాలుస్తూ సందడి చేస్తున్నారు. మహిళలు యువతులు ఆనందోత్సాహాలతో పాల్గొంటున్నారు.





# ప్రశ్నార్థకంగా ఎత్తిపోతల పథకాలు..!



- నాలుగు ఎత్తిపోతల పథకాలకు కాలదోషం
- సుమారు రూ. 40 కోట్ల మేరకు ప్రజాధనం వృథా
- ఉసూరుమంటున్న రైతులు

**ఆర్‌వి ప్రతినిధి :** కలలు కల్లలవడంలంటే ఏమిటో తుళ్ళూరు మండలం రైతుల పరిస్థితి చూస్తే ఇట్టే అర్థమవుతుంది. తుళ్ళూరు పరిసర గ్రామాలలో పత్తి, పొగాకు వంటి వాణిజ్య పంటలు తప్ప ప్రత్యామ్నాయ పంటలు పండించేందుకు ఏమాత్రం అవకా శంలేని రోజులవి. తుళ్ళూరు పరిసరాల్లో పండే పొగాకు నాణ్యత ఉండటం లేదని పండించిన పొగాకుకూ గిట్టుబాటు ధరలు పలకని పరిస్థితులలో ఈ ప్రాంతాల రైతులు, కూలీలు, ఎలా బతకాలి, పొగాకు పంట కాకుండా ప్రత్యామ్నాయంగా ఏ పంటలు సాగు చేసుకోవాలోనని తలలు పట్టుకున్నారు. ఈ నల్లరేగడి భూములలో ఎలాంటి పంటలు పండించాలి, ఏ పంటలు సాగు చేసుకోవాలో అర్థంకాని పరిస్థితి. అప్పటి పార్లమెంట్ సభ్యుడు రాయపాటి సాంబశివరావు చొరవతో తుళ్ళూరు మండలంలో తొలిసారిగా రాయపూడి ఎత్తిపోతల పథకం రైతులకు ఆధునిక దేవాలయంగా దర్శనమిచ్చింది. మూడు దశాబ్దాల క్రితం నాబార్డు సహకారంతో సుమారు రూ 5 కోట్ల వ్యయంతో సుమారు 5 వేల ఎకరాల భూములను ఈ ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు అందించడంతో పొగాకు పంటకు ప్రత్యామ్నాయంగా పత్తి, మిరప, వరి, మొక్క జొన్న పంటలపై రైతాంగం దృష్టి సారించారు. ప్రత్యామ్నాయ పంటలు సాగు చేస్తూ రైతులు ఆర్థికంగా మెరుగుపడి ప్రగతివైపునకు అడుగులు వేశారు.

ఇదే స్ఫూర్తితో గత పదేళ్ళల్లో సుమారు రూ 25 కోట్ల వ్యయంతో తుళ్ళూరు, అనంతవరం ఎత్తిపోతల పథకాలు కూడా రైతులకు అందుబాటులోకి వచ్చాయి. దీంతో సుమారు 15 వేల ఎకరాలకు పైగా భూములు ప్రత్యామ్నాయ పంటల సాగులోకి వచ్చాయి. వీటికంటే ముందే సుమారు 300 ఎకరాల మాగాణికి సాగునీరు అందించేందుకు వైకుంటపురంలో ఏర్పాటు చేసుకున్న మినీ ఎత్తిపోతల పథకం అంతంత మాత్రంగా తుళ్ళూరు మండలంలోని రాయపూడి, బోరుపాలెం, అబ్బురాజు పాలెం, దొండపాడు గ్రామాల కు సాగునీరు అందిస్తూ ఉంది. ఈ క్రమంలో 15,000 నుంచి 20,000 ఎకరాల వరకు ఆరుతడి సాగుతో తుళ్ళూరు మండలం సస్యశ్యామలంగా మారి నాలుగు రూపాయలు రైతులు సంపాదించుకుంటున్నారు.







### రైతులకు మేలు జరిగేనా ?

మండలంలో ప్రస్తుత పరిస్థితులలో నవ్యాంధ్ర రాజధాని నిర్మాణం తుళ్ళూరును వరించింది. ఇది వరమో, శాపమో ఎవ్వరికీ అర్థం కాని పరిస్థితి. జరుగుతున్న పరిణామాలు వల్ల రైతులకు మేలు జరుగుతుందో, కీడు జరుగుతుందో, ఈ రాజధాని నిర్మాణం వల్ల ఈ ప్రాంతానికి ఏమి ప్రయోజనాలు వస్తాయో ఎవ్వరికీ స్పష్టత లేకపోయినా ఏమి నష్టపోతున్నామో అందరికీ అర్థం అవుతోంది. ఏడాది పొడవునా పంటలు పండే పచ్చని పంటపొలాలు, వాటికి ఆధారమైన నాలుగు ఎత్తిపోతల పథకాలు. వీటితో పాటు పరుగు పరుగున వచ్చిపడే పొల్యూషన్, ఆహారకొరత, మితిమీరిన జనాభా, ఆర్థిక, ఆహారం, ఉద్యోగ ఉపాధి సంక్షోభాలు వస్తాయని ఈ ప్రాంత ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కనీసం రెండు తరాల ప్రజలు అనేక అవస్థలు పడక తప్పదని భయపడుతున్నారు. వ్యవసాయం, కూలి పనులు చేసుకునేందుకు భూములు లేక వ్యవసాయదారులు, వ్యవసాయ కూలీలు, కౌలు రైతులు వలసలు వెళ్లే పరిస్థితి వస్తుందని ఈ ప్రాంత ప్రజలు భావిస్తున్నారు. రాజధాని నిర్మాణం పూర్తయ్యే సమయానికి ఈ ప్రాంతానికి చెందిన వారెవ్వరూ ఇక్కడ కనబడరని ఎక్కువ శాతం మంది ప్రజలు పొరుగు రాష్ట్రాలు, దేశాలకు చెందినవారే నవ్యాంధ్ర రాజధానిలో ఉండే అవకాశాలు ఉన్నాయని మేధావులు, విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

ఇదే క్రమంలో సుమారు 20 వేల ఎకరాలకు సాగునీరు అందించే ఎత్తిపోతల పథకాలు ఇకపై నిరుపయోగం కానున్నాయని అర్థం చేసుకుంటున్న రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం రైతులకు భవిష్యత్తుపై భరోసా కల్పించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# జోరుగా.. హుషారుగా .. 'మెబాచ్‌లో' షికారు



**ఆర్‌వి ప్రతినిధి :** లగ్జరీ (విలాసవంతమైన) కార్లు వాడే వారికి శుభవార్త ... మెర్సిడెస్ బెంజ్ మేబాచ్ ఎస్ 600 కారు మార్కెట్లోకి వచ్చింది. ఇప్పటివరకు మార్కెట్‌ను ఏలుతున్న జర్మనీ తయారీ ఆడి లక్స్ కార్‌మార్క్స్‌ను తలదన్నేలా పూనేలో తయారయిన పెద్ద కారు అత్యధిక వేగంతో రోడ్లపై తిరుగుతోంది. దీనిలో ఐదుగురు సౌకర్యవంతంగా కూర్చోవచ్చు. అవసరం అనిపిస్తే ఒక్క బటన్‌తో కారు టాప్‌ను మార్చుకోవచ్చు. గ్లాస్ టాప్‌లో వర్షాన్ని ఎంజాయ్ చేస్తూ వెళ్లవచ్చు. పచ్చని పంటపొలాల మధ్యన ఉన్నారనుకోండి.. టాప్ పూర్తిగా తొలిగించి పైరగాలిని ఆస్వాదించవచ్చు. ఆటోమేటిక్ సిస్టం ద్వారా డిక్కీ ఓపెనింగ్, క్లోజింగ్ చేసుకునే వీలుంది. బ్రేక్, హెడ్‌లకు ఎల్‌ఈడీ లైట్లు వాడారు. ఆటోమేటిక్ డోర్‌లాక్‌తో పాటు మన ఇంటిలాక్ సిస్టంను కూడా అనుసంధానం చేసుకోవచ్చు. చలిగా ఉన్నప్పుడు ఆటోమేటిక్ సీట్లలో ఎయిర్ కండీషన్ ఉంటుంది. కారులో కూర్చొని ఆఫీసు పనులను ఇంటర్‌నెట్ వ్యవస్థతో చక్కబెట్టుకోవచ్చు.

వెన్నునొప్పి కలిగించకుండా వెన్నులోని లంబార్ భాగాన్ని సుతిమెత్తగా మసాజ్ చేసే సీట్లు ఎంబిఐ కారు సొంతం. దిక్కును సూచించే కంపాస్, స్పీడును సెట్ చేసుకునే క్రూయిజ్, మేకప్ చేసుకునేందుకు మిర్రర్ దీని ప్రత్యేకత. ఎంతస్పీడులో వెళుతున్నా సడన్ బ్రేక్ వేస్తే కుదుపులు ఉండవు. గేర్లు ఉండవు, అంతా ఆటోమాటిక్ .. ఏకోణంలో వెనుక వాహనాలు ఉన్నా డ్రైవర్లకు కనిపించే బ్లైండ్‌స్పాట్ అద్దం అమర్చారు. టైర్ ప్రెషర్ వార్నింగ్, ప్రథమ చికిత్సకు కిట్, పిల్లలకు సేఫ్టీ లాక్స్, నలువైపులా కెమేరాలు దీనిలో ఉన్నాయి. దీని వాస్తవ ధర రూ. 2.6 కోట్లు ...... మరి మన రాజధానిలో ఎవరు దీనిలో షికారు చేయనున్నారో...?

# పచ్చని పల్లెకళకు సింగపూర్ సింగారం...



సీఎం చంద్రబాబు నాయుడి మానస పుత్రిక నవ్యాంధ్ర రాజధాని అని అది సకల సిద్ధాంతాలకు,వైభోగాలకు,హైటెక్ సొబగులకు, భావి తరాలకు మార్గదర్శకమని ప్రభుత్వం ప్రచారం చేసుకుంటున్న విషయం తెలిసిందే. రాజధాని ప్రాంతంలో పండే సుమారు 150 రకాల పంటలు, నిత్యం పచ్చదనం పరుచుకున్న పుడమి అందాలు, క్యారెట్, క్యాబేజీ, కరివేపాకు, క్యాలీఫ్లవర్, పచ్చ అరటి, కూరరిటి వంటి కూరగాయలు, అరటి గెలలు ఈ ప్రాంతానికి ప్రత్యేక ఆకర్షణలు. ప్రతి గ్రామంలో ముఖద్వారంలా దర్శనమిచ్చే తాడి, కొబ్బరి చెట్లు కోనసీమ అందాల అనుభూతులను కలిగిస్తుంది. ఇలాంటి పచ్చని పెల్లెకు కళ తప్పుతున్నాయి. ఈ ఆకుపచ్చని పల్లెలకు బలవంతంగా పాలకులు సింగపూర్ సింగారాన్ని అద్దుతున్నారని స్థానికులు అంటున్నారు. ఏది ఏమైనా అనివార్యమైన రాజధాని నిర్మాణంలో స్లిమ్ అండ్ బ్యూటి గ్రీనరీ ఉంటుందని ప్రభుత్వ పెద్దలు చెబుతున్న నేపథ్యంలో పచ్చదనం శాశ్వతమవ్వాలని రాజధాని ప్రజలు కోరుకుంటున్నారు.









# సంకటంలో లంక గ్రామాలు



- భయాందోళనలో 500 లంక కుటుంబాలు
- రాజధాని నిర్మాణంలో నలిగిపోతున్న లంక వాసులు
- లంక గ్రామాలపై స్పష్టత ఇవ్వని ప్రభుత్వం

ఆర్‌వి ప్రతినిధి :

*నవ్యాంధ్ర రాజధాని నిర్మాణంలో లంక గ్రామాల మనుగడ ప్రశ్నార్థకమవుతోంది. ఏడాది కాలంగా లంక గ్రామాల ప్రజలు సంకట స్థితిలో బతుకుతున్నారు. ప్రభుత్వం నుంచి క్రీడా అధికారుల నుంచి ఎలాంటి స్పష్టత లభించకపోవడంతో లంకలు ఏమవుతాయి. వారి పొలాలు, గ్రామాల పరిస్థితి ఏమిటనే దానిపై స్పష్టత లేక తమకు ఎలాంటి ఉపద్రవం ముంచుకొస్తుందోనన్న భయంలో లంక గ్రామాల ప్రజలు బిక్కుబిక్కుమంటూ గత ఏడాదిగా కాలం వెళ్ళదీస్తున్నారు. తమ గోడు ఎవరికి వెలిబుచ్చాలో, తమను ఎవరు ఆదుకుంటారో అర్థం కాక లంక వాసులు నలిగిపోతున్నారు. 'ఎంకిపెళ్ళి సుబ్బిచావుకు' అన్న చందంగా లంక గ్రామాల పరిస్థితి తయారైంది. వివరాల్లోకి వెళితే తుళ్ళూరు మండలంలోని కృష్ణానదిలో రాయపూడి, లింగాయపాలెం, ఉద్దండ్రాయునిపాలెం, బోరుపాలెం గ్రామాల పరిధిలో అనేక లంక గ్రామాలు ఉన్నాయి. వీటిలో కొన్ని లంకల్లో ప్రజలు జీవిస్తున్నారు. మరికొన్ని లంకల్లో వ్యవసాయం చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో కృష్ణానదిలోని పెదలంక ఉద్దండ్రాయునిపాలెం లంకల్లో సుమారు 500 కుటుంబాలు నివాసముంటున్నాయి. ఇదే క్రమంలో సుమారు 1000 ఎవరాల వ్యవసాయం కూడా ఆయా లంక గ్రామాల్లో సాగవుతున్నాయి.*

## లంక గ్రామాలకు శాపాలు



చుట్టూ నీరు, మధ్యలో ఇసుక తిన్నెలు, రెల్లుగడ్డి బీళ్ళు, అక్కడక్కడా పంటపొలాలు, నదిలో చేలు పట్టుకుంటూ కనిపించే పడవులు తప్ప మరో ప్రపంచం తెలియని లంక గ్రామాల ప్రజలకు గత ఏడాది వరకు విజయవాడ ఔటర్ రింగ్ నిర్మాణం, నేడు రాజధాని నిర్మాణాలు శాపంగా మారాయి. విజయవాడ ఔటర్ రింగ్ నిర్మాణంలో భాగంగా కృష్ణా నదిపై బ్యారేజి నిర్మిస్తారని ప్రచారం జరిగింది. బ్యారేజి నిర్మాణాలు జరిగితే వచ్చే బ్యాక్ వాటర్‌తో లంకలు ముంపునకు గురి అవుతాయని లంక గ్రామాల ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేశారు. అయితే బ్యారేజి నిర్మాణం పనులు మరుగున పడిపోయి నేడు రాజధాని నిర్మాణం పనులు తెరముందుకు వచ్చాయి. దీంతో గత ఏడాది వరకు బ్యారేజి భయంతో వున్న లంక గ్రామాలు, లంక సాగుభూముల లబ్ధిదారులను ఇప్పుడు రాజధాని భయం వెంటాడుతోంది. రాజధాని మాస్టర్ ప్లాన్ ఇచ్చినందుకు సింగపూర్ కంపెనీకి 500 ఎకరాల లంకభూములను ప్రభుత్వం ఇచ్చేయనుందని ఇటీవల కొన్ని పత్రికల్లో వచ్చిన కథనాలతో నిద్రపట్టని రాత్రులు గడుపుతున్నామని పలువురు లంక గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఇంత ఆవేదన చెందుతున్నా తమకు ఎటువంటి హామీలను ప్రభుత్వం గానీ అధికారులు, మంత్రులు ఇవ్వడంలేదని, తమకు పట్టాదారు పాస్ పుస్తకాలు కూడా లేవని ఈ నేపథ్యంలో ల్యాండ్ పూలింగ్‌లో ప్రభుత్వం తమకు ఎలాంటి పరిహారం ఇస్తుందో కనీసం చెప్పడం లేదని లంకగ్రామాల ప్రజలు, లంకభూముల లబ్ధిదారుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## నాలుగు తరాలుగా సాగు చేసుకుంటున్న భూములు ఏమవుతాయో ?

గత 90 ఏళ్ళుగా, నాలుగు తరాలుగా సాగు చేసుకుంటున్న తమ భూములు, గ్రామాలు ఏమవుతాయోనని కృష్ణా నది మధ్యలో ఉన్న పెదలంక వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే క్రమంలో రాయపూడి గ్రామానికి చెందిన ఎస్సీలకు 1922లో అప్పటి బ్రిటీష్ ప్రభుత్వం ఎస్సీల అభివృద్ధికి లంక భూములు సాగు చేసుకునేందుకు అవకాశం కల్పించింది. ఆ భూములను ఎస్సీలు గత నాలుగు తరాలుగా సాగు చేసుకుంటున్నారు. వాటికి ప్రభుత్వం ఇచ్చే ప్రత్యేక ప్యాకేజీల ఫలాలు ఏవీ అందలేదు. దీంతో 1980లో లబ్ధిదారుల పోరాట ఫలితంగా 140 మందికి ప్రభుత్వం పట్టాలు పంపిణి చేసింది.



అయితే పట్టాదారు పాస్ పుస్తకాలు లేకపోవడంతో బ్యాంక్ రుణాలు, ప్రభుత్వం ఇచ్చే పంట నష్టపరిహారాలు వంటివి లబ్ధిదారులకు అంద లేదు. అయినా కష్టనష్టాలకోర్చి భూమిని నమ్ముకునే జీవించారు. ఈ నేపథ్యంలో లబ్ధిదారులు అంబేద్కర్ కో-ఆపరేటివ్ జాయింట్ ఫార్మింగ్ సొసైటీగా ఏర్పడి పట్టాదారు పాస్ పుస్తకాల కోసం మండలస్థాయి అధికారుల నుంచి రాష్ట్రస్థాయి అధికారుల వరకు పోరాటం చేస్తూనే ఉన్నారు. అయినా ఏమాత్రం వారికి ప్రయోజనం జరుగలేదు. ఇదిలా ఉండగానే అనేక సమస్యలు లంక వాసులను వెంటాడుతూ వచ్చాయి.

## లంకభూములపై పెద్దల కన్ను

మండలంలోని రాయపూడి కృష్ణానది పరివాహంలో ఉన్న లంకభూములపై ఎప్పుడూ పెద్దల కన్ను పడుతూనే ఉంది. వారి నుంచి అతి కష్టం మీద బయటపడుతూ లంకభూములను లబ్ధిదారులు కాపాడుకుంటూ సాగు చేసుకుంటూ వస్తున్నారు. రాయపూడి సొసైటీ పరిధిలో సుమారు 200 మంది ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులు ఉన్నారు. వారికి 2004లో అప్పటి జిల్లా కలెక్టర్ పిడబ్ల్యూడి పరిధిలోని సుమారు 160 ఎవరాల లంక భూములను సాగు చేసుకునేందుకు అనుమతులిచ్చారు. అయితే 120 ఎకరాలను ఉచితంగా సాగు చేసుకునేందుకు ప్రభుత్వం ఒక్కో లబ్ధిదారునికి రూ 5 వేలు ఆర్థిక సహాయం కూడా అందించింది. వాటితో లబ్ధిదారులు కేవలం 70 ఎకరాల భూమిని మాత్రమే బాగు చేసుకోగలిగారు. ఈ క్రమంలో అప్పటి మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్, జిల్లా కలెక్టర్‌లు ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు, ఎస్సీ కార్పొరేషన్ నిధులు విడుదల చేసి ఎస్సీల భూములు బాగు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. అయిత పీడబ్ల్యూడీ అధికారులు మాత్రం బడా బాబులకు ఆ భూములను కట్టబెట్టే కుట్రలు చేశారని లబ్ధిదారులు తెలిపారు. ఈ విషయాన్ని అప్పట్లో లబ్ధిదారులు రెవెన్యూ అధికారుల దృష్టికి తెచ్చారు. తమకు న్యాయం చేయాలని పెద్దల కన్ను పేదల భూములపై పడకుండా తమను కాపాడాలని వారు అధికారులను కోరిన విషయాన్ని ఈ సందర్భంగా లబ్ధిదారులు గుర్తు చేశారు. ఇంతా చేసి ఎన్నో పోరాటాలతో తమ భూములను కాపాడుకుంటున్న తరుణంలో రాజధాని ప్రతిపాదన తమను పాతాళంలో పడవేస్తుందని, కాపాడాల్సిన ప్రభుత్వం తమను కబళించి వేస్తుందనే భయంలో బతుకుతున్నామని లబ్ధిదారులు వాపోతున్నారు.



## రోడ్డున పడనున్న 500 లంక కుటుంబాలు

మండలంలోని బోరుపాలెం, హరిశ్చంద్రపురం, రాయపూడి పెదలంకలతో పాటు, ఉద్దండ్రాయునిపాలెం, వెంకటపాలెం లంకలలో గత 100 సంవత్సరాలుగా నివాసముంటున్న సుమారు 500 లంక కుటుంబాలు రోడ్డున పడనున్నాయని లంకవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ పరిస్థితి ఏమిటో అర్థంకాక అవస్థలు పడుతున్న లంకవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజధాని అంశం తమకు పుండు మీద పుట్రలా మారిందని వారంటున్నారు. గతంలో బ్యారేజి నిర్మాణం జరిగితే బ్యారేజి వద్ద నిల్వ వుండే నీటితో పాటు బ్యాక్ వాటర్ దెబ్బకు లంకలు నదిలో మునిగి పోతాయని, పొలాలు నదిలో కలిసి పోతాయని భయంలో వున్న తమకు రాజధాని భయం వెంటాడుతుందని అంటున్నారు. అధికారులు ప్రభుత్వం తమను ఆదుకోకుంటే 500 కుటుంబాలు రోడ్డున పడతాయని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నది మధ్యలో వున్న లంకవాసులు భవిష్యత్తు, ప్రభుత్వంపై ఆధారపడి వున్న విషయాన్ని అధికారులు గమనించాలని లంకవాసులు కోరుతున్నారు. లంకగ్రామాలు ఖాళీచేసి బైటకు రావలసిన పరిస్థితి తమకు తేవద్దని వారు వేడుకుంటున్నారు. తమ భయాలను, ఆందోళనను నివృత్తి చేసి తమకు న్యాయం జరిగేలా అధికారులు చూడాలని వారు కోరుతున్నారు.

# కాలగర్భంలో కనుమరుగవుతున్న కాకతీయ చరిత్ర

# గతం

**తుళ్లూరు మండలంలోని వెలగపూడి, మల్కాపురం, మందడం, పరిసర గ్రామాలు కాకతీయ చరిత్రకు నిలువెత్తు సాక్ష్యంగా ఉన్నాయి. మల్కాపురంలో ఉన్న సుగాలీ కాలనీలో ఉన్న ఏక శిలాస్థూపంపై చెక్కిన లిపి వాటికి ఆధారం. దీనికి తోడు శతాబ్దాల చరిత్రకు తార్కాణంగా అతిపురాతన శివాలయం ఇక్కడ ఉంది. ఈ ఆలయంపై చెక్కిన పలు కళాకృతులు ఆనాటి వైభవానికి ప్రతీకలుగా నిలుస్తాయి. కాకతీయుల కాలంలో ఇక్కడ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వైద్యశాస్త్రం, పరిపాలనకు సంబంధించిన కార్యాలయాలు ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. గతంలో ఎంతో మంది చరిత్రకారులు మల్కాపురంపై అధ్యయనాలు చేసిన దాఖలాలు ఉన్నాయి.**

ఆర్‌వి ప్రతినిధి - తుళ్లూరు



నాటి నైపుణ్యానికి నిదర్శనంగా శివాలయంపై చెక్కిన ఆకృతులు



దుస్తులు ఉతికేందుకు వినియోగిస్తున్న శిల్పం



దుస్తులు ఆరేసుకునేందుకు వాడుతున్న శిల్పకళాశకలం



శిథిలమవుతున్న చారిత్రక శిల్పాలు



కాకతీయ చారిత్రక నిలువెత్తు సాక్ష్యం ఈ ఏక శిల శిల్పం

## మందడం-వెంకటపాలెం మధ్యగా

# ఔటర్‌రింగ్‌రోడ్డు ఏనాటికో..?

- టెండర్ల ప్రకటన వరకు వచ్చి ఆగిన బైపాస్ రోడ్, బ్యారేజీ నిర్మాణ పనులు
- 1834 కోట్లతో బైపాస్ రోడ్డు, కృష్ణానదిపై బ్యారేజీ నిర్మాణాలకు సిద్ధమన్న నేషనల్ హైవే అథారిటీ ఆ ఊసే ఎత్తడం లేదంటూ స్థానికుల ఆగ్రహం
- నేషనల్ హైవేతో పెరిగి, రాజధానితో భూముల ధరలు తగ్గాయంటున్న జరీబు రైతులు




**నిత్యం ఏ పంటలు వేయాలి, ఏ మందులు వాడాలి అని ఆలోచించే తాము నేడు ఏ ధర వస్తే భూములు అమ్ముకోవాలి అని ఆలోచించే దుస్థితికి తీసుకువచ్చిన ప్రభుత్వాల తీరుతో తల్లడిల్లిపోతున్నామని పలువురు రైతులు వాపోతున్నారు.**

**ఆర్‌వి ప్రతినిధి :** గత ఐదేళ్ళుగా విజయవాడ ఔటర్ రింగ్ నిర్మాణ అంశం గుంటూరు, కృష్ణా జిల్లా ప్రజలను ఉత్కంఠకు గురి చేసిన విషయం తెలిసిందే. సుమారు 1,834 కోట్లతో విజయవాడ ఔటర్‌రింగ్ నిర్మాణంతో పాటు రాజధాని ప్రాంతంలోని వెంకటపాలెం, మందడం మీదుగా కృష్ణానదిపై బ్యారేజీ నిర్మాణం కూడా జరుగుతుందని గత రెండేళ్ళుగా తుళ్ళూరు మండలంతో పాటు గుంటూరు కృష్ణా జిల్లాలో విస్తృతంగా ప్రచారం జరిగింది. రాజధాని ప్రతిపాదన తెరముందుకు రావడంతో ఔటర్ రింగ్ అంశం పక్కన పడింది. అసలు ఔటర్ రింగ్ నిర్మాణం వుందా లేదా? వుంటే అది గతంలో లాగే వుంటుందా, లేక మార్పులు ఏమైనా జరిగాయా అనే అనుమానాలను రాజధాని ప్రాంత ప్రజలు వ్యక్తపరుస్తున్నారు. దీనికి కారణం ఔటర్ రింగ్ నిర్మిస్తున్నాం అని ప్రభుత్వం ప్రకటించినపుడు పెరిగిన భూముల ధరలు, రాజధాని ప్రకటన వెలువడిన తర్వాత నిలిచిపోయాయని రైతులు అంటున్నారు. అలాంటి ఔటర్ రింగ్ ప్రతిపాదన రాజధాని నిర్మాణంతో తెరమరుగు కావడం వెనుక ఉన్న కోణాలు తెలుసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు భావిస్తున్నారు. దీనిపై సంబంధిత అధికారులు వివరణ ఇవ్వాలని వారు కోరుతున్నారు.

రెండేళ్ల క్రితం నేషనల్ హైవే అధికారులు తుళ్ళూరు మండలం మీదుగా ఔటర్ రింగ్ వస్తుందని ప్రకటించారు. ఈ మేరకు సర్వేలు నిర్వహించి కృష్ణానది కరకట్టపై అక్కడక్కడా శాటిలైట్ సర్వే నిర్వహిస్తూ గుర్తులు కూడా వేశారు. ఈ నేపథ్యంలో బైపాస్ నిర్మాణం ప్లాను మారిందని కృష్ణాజిల్లాలో జగ్గయ్యపేట నుంచి అమరావతి మండలం మీదుగా చిలకలూరి పేటకు బైపాస్ నిర్మాణం జరుగనుందని కూడా పుకార్లు వ్యాపించాయి. దీంతో రెండేళ్ళ క్రితం పత్రికల్లో వచ్చిన బైపాస్ టెండర్ల ప్రకటనతో రైతుల ఉత్కంఠకు తెరపడింది. ఔటర్ రింగ్ నిర్మాణ పనుల ప్రక్రియ ఎట్టకేలకు ఓ కొలిక్కి రావడంతో మండల ప్రజల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. 1834 కోట్లతో కృష్ణానదిపై బ్యారేజీ, గుంటూరు, కృష్ణా జిల్లాలో సుమారు 50 కిలోమీటర్ల మేర బైపాస్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం, నేషనల్ హైవే అథారిటీ ఆధ్వర్యంలో టెండర్లు ప్రక్రియ మొదలు పెట్టిందని తెలుసుకున్న మండల ప్రజలు హర్షం ప్రకటించారు. ఇదే క్రమంలో అప్పటి వరకు మందడం, వెంకటపాలెం ప్రాంతాలలో ఉన్న జరీబు భూములు, ప్రతిపాదిత బైపాస్ రోడ్‌కు ఇరువైపున ఉన్న భూముల ధరలు అమాంతంగా పెరిగి పోయాయి. ఎకరం కోటి రూపాయలకు పైగానే ధరలు పలికాయి.

### అధికారులు ఏమన్నారంటే !

శాటిలైట్ సర్వే పనులు, సాంకేతిక అనుమతుల ప్రక్రియ పూర్తయినట్లు నేషనల్ హైవే అథారిటీ డైరెక్టర్ మూర్తి తెలిపారు. నేషనల్ హైవే అథారిటీ కృష్ణానదిపై నిర్మించే బ్యారేజీతో పాటు నేషనల్ హైవే రహదారి నిర్మాణానికి రూ.1834 కోట్లకు టెండర్లను పిలిచినట్లు చెప్పారు. త్వరలో టెండర్లు పూర్తి చేసి మంగళగిరి చిన కాకాని నుంచి కృష్ణాజిల్లా చిన్న అవుటపల్లి వరకు సుమారు 50 కిలోమీటర్లు విజయవాడ ఔటర్ రింగ్ నిర్మాణం జరుగనుందని తెలిపారు. బైపాస్ రోడ్ చిన కాకాని నుంచి తుళ్ళూరు మండలం వెంకటపాలెం, మందడం గ్రామాల మీదుగా కృష్ణానది వరకు గుంటూరు జిల్లాలో నిర్మితం కానుందన్నారు. నదిలో నిర్మించే బ్యారేజీ నిర్మాణానికి అనుసంధానంగా నది అవతల ఒడ్డు కృష్ణా జిల్లా సూరాయపాలెం నుంచి బైపాస్ ప్రారంభమై కృష్ణాజిల్లా నున్న మీదుగా చినఅవుటుపల్లి వరకు బైపాస్ నిర్మాణం జరుగనుందని తెలిపారు. విజయవాడకు రద్దీ నివారించ డంతో పాటు విశాఖపట్నం, హైదరాబాద్, మద్రాసుకు వెళ్ళే వాహనాలకు ట్రాఫిక్ సమస్య తొలగనుందని మూర్తి వివరించారు.

### తుళ్ళూరు మండలంలో సన్నకారు రైతుల ఆందోళన

తుళ్ళూరు మండలంలో మీదుగా బైపాస్ రోడ్ నిర్మాణం జరుగుతున్న క్రమంలో సుమారు 200 ఎకరాల మేరకు చిన్న సన్నకారు రైతుల భూములు బైపాస్ నిర్మాణంలో కలువనున్నా యని వెంకటపాలెం, మందడం గ్రామాల నుంచి రైతులు ఆందోళన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వెంకటపాలెం, మందడం గ్రామాలకు వచ్చిన ఎంపీలను, ఎంఎల్ఏలను, మంత్రులను కలిసి రైతులు బైపాస్ నిర్మాణం రూటు మార్చాలని అభ్యర్థించారు. జాతీయ స్థాయిలో జరిగే కార్యక్రమాలను అడ్డుకోవడం తగదని అందరికీ మేలు జరిగే పనిలో కొంతమందికి కాస్త ఇబ్బందులు కలగవచ్చని ప్రజా ప్రతినిధులు సర్ధిచెప్పారు. బైపాస్‌తో పొలాలు పోగొట్టుకుంటున్న వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటానని వారు రైతులకు హామీ ఇచ్చారు. బైపాస్ నిర్మాణం జరిగే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని, భూములకు మంచి ధరలు వస్తాయని రైతులకు అప్పటి ఎంపీ రాయపాటి సాంబశివరావు హామీ కూడా ఇచ్చారు.

### పెరిగిన రియల్ ఎస్టేట్ వ్యాపారం

విజయవాడ ఔటర్ రింగు రోడ్డు నిర్మాణం ప్రతిపాదనలు ఊపందుకోవడంతో తుళ్ళూరు మండలంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు పెద్ద సంఖ్యలో పాగా వేశారు. ఈ నేపథ్యంలో రియల్ వ్యాపారానికి రెక్కలు వచ్చినట్లైంది. కృష్ణాజిల్లా సూరాయపాలెం నుంచి తుళ్ళూరు మండలంలోని మందడం, వెంకటపాలెం మధ్య గుండా కృష్ణానదిపై బ్రిడ్జి నిర్మాణం కూడా జరుగుతున్నట్లు ప్రచారం జరగటంతో రియల్టర్లు రెక్కలు కట్టుకుని మరీ కృష్ణానది పరివాహక గ్రామాలలోని పంట పొలాలలో వాలుతున్నారు. నిత్యం వందలాది మంది రియల్టర్లు తమ వ్యాపారం కోసం సర్వేలు నిర్వహించడంతో పాటు ఔటర్‌రింగ్ నిర్మాణం కంటే వేగంగా తమ రియల్ ఎస్టేట్ వ్యాపారాలను అభివృద్ధి పరుచుకునేందుకు ఎన్నో ప్రయత్నాలు చేశారు. గుంటూరు, కృష్ణా, జిల్లాలతో పాటు విశాఖ, హైదరాబాద్ నుంచి కూడా కార్పొరేట్ సంస్థలు తుళ్ళూరు, తాడేపల్లి మండలాల పరిధిలో ఉన్న పొలాలపై రియల్ వ్యాపారం చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో స్థానిక రైతులు కూడా రియల్ ఎస్టేట్ ఏజంట్లుగా, బ్రోకర్లుగా మారేందుకు సిద్ధమయ్యారు. దీంతో శాటిలైల్ సర్వేకు ముందు కేవలం రూ. 10 లక్షలు నుంచి 20 లక్షలలోపు మాత్రమే ధర పలికిన పొలాలు ఒక్కసారిగా రూ. రెండు కోట్లకు చేరింది.

### రాజధాని ప్రతిపాదనతో తగ్గిన భూముల ధరలు

బైపాస్ రోడ్ నిర్మాణంలో మందడం, వెంకటపాలెం జరీబు భూముల ధరలు రెండేళ్ళక్రితం రూ. 2 కోట్ల వరకు ధరలు పెరిగాయి. అనంతరం బైపాస్ రోడ్ ప్రతిపాదన మరుగున పడిపోయి, రాజధాని తెరముందుకు రావడంతో ప్రస్తుతం రూ. కోటి రూపాయలకు కూడా భూముల ధరలు పలకడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాజధాని నిర్మాణంలో భాగంగా బైపాస్ రోడ్ నిర్మాణం, కృష్ణానదిపై నిర్మించే బ్యారేజీ నిర్మాణం పనులు ఆగి పోవచ్చనే ప్రచారం మండలంలో ఊపందుకుంది. ఎటువంటి ముందస్తు ఆలోచనలు లేకుండా పాలకులు ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు ప్రణాళికలు వేసుకుంటూ ఈ ప్రాంత ప్రజలు, రైతుల జీవితాలతో చెలగాట మాడుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏడాదికి నాలుగు పంటలు పండించుకుంటూ ఆనందంగా బతుకుతున్న తమ జీవితాలలో బైపాస్ రోడ్ నిర్మాణం, రాజధాని నిర్మాణాలు కల్లోలం సృష్టిస్తున్నాయని వారంటున్నారు. నిత్యం ఏ పంటలు వేయాలి, ఏ మందులు వాడాలి అని ఆలోచించే తాము నేడు ఏ ధర వస్తే భూములు అమ్ముకోవాలి అని ఆలోచించే పరిస్థితికి తీసుకువచ్చారని వాపోతున్నారు.




**మీతల్లి....చెల్లి....అక్క...కుమార్తె...మాతృ సమానురాలు...వదిన..భార్య.. ఎవరైనా కావచ్చు.**

వారిపట్ల మీ అభిప్రాయం ఏమిటి ? వారితో మీ నడవడిక, హావభావాలు ఎలా ఉన్నాయో ఒక సారి చూసుకోండి...ఎందుకంటే ఆమె కూడా గౌరవానికి, గుర్తింపునకు అర్హురాలని మరచిపోకండి. సమాజ వికాసానికి కుటుంబం ప్రామాణికం అయితే కుటుంబానికి వ్యక్తులు ప్రాతిపదికగా ఉంటారు. ఆరోగ్యవంతమైన సమాజానికి వ్యక్తిగతఆలోచనా విధానం చాలా ముఖ్యం. ఈ తరం యువతను సినిమాలు, బ్లాగులకు బానిస అయ్యారని చెప్పక తప్పదు. సెలయేరులైన మద్యం మీ విచక్షణా జ్ఞానాన్ని కనుమరుగు చేయకుండా చూసుకోండి. ఆమె అభివృద్ధే దేశాభివృద్ధిగా గుర్తిద్దాం.......

సమాజం, దేశం పెను మార్పులకు లోనవుతున్న ఈ సమయంలో మార్పులు అంగీకరించడానికి ఆమె మానసిక, ఆర్థిక సామాజిక, మానసిక స్థితులను రానున్న ఆమె శీర్షికలో అందించనున్నాము. అంతేకాకుండా హక్కులు, సమాజం నుండి నారి ఆశించేదేమిటి ? ఎలాంటి సమాజాన్ని తాను కోరుకుంటుంది...తన సంతానానికి, దేశాన్ని ఆమె ఏం ఇవ్వాలనుకుంటుంది ? ఇంతే కాకుండా మహిళలు వంటిల్లు కుందేలు నుండి ఆర్థిక శక్తిగా ఎదగడం ఎలా ? తదితర అంశాలతో 'ఆమె' ను ధారావాహికంగా ప్రచురిస్తామని తెలియచేయటానికి ఎంతో సంతోషిస్తున్నాం.....మరీ ముఖ్యంగా రాజధాని ప్రాంత స్త్రీల సమస్యలు అధికప్రాధాన్యత కలిగి ఉంటాయి. ఆమెకు రాజధాని వార్తలు చేదోడు వాదోడుగా ఉండి ముందుకు నడిపిస్తామని ఈ సందర్భంగా తెలియచేసుకుంటుంన్నాం. యత్రనార్యస్తు పూజ్యతే తత్ర దేవతా: రమంతే........అంటే ఎక్కడ స్త్రీలు గౌరవించబడితే అక్కడ దేవతలు కొలువుంటారని, సిరిసంపదలు, సుఖసంతోషాలు చోటుచేసుకుంటాయని అర్థం....

ఆమెను ముందుకు నడిపి మనమంతా ఆయురారోగ్యాఐశ్వరాలతో వర్థిల్లుదాం.......

## అంకెల గారడి

# ఆపండి సారూ..



పింఛను విషయంలో లెక్కలు తేల్చాలంటూ ఆందోళన చేస్తున్న నిరుపేదలు

- సిఆర్‌డిఏ అధికారులకు రాజధాని ప్రజల విన్నపం
- భూమిలేని నిరుపేదల పింఛన్ విషయంలో అధికారుల తప్పుడు లెక్కలు
- తేలని తుది జాబితా సర్వే

**ఆర్‌వి ప్రతినిధి :** రాజధాని ప్రాంతంలోని భూమి లేని నిరుపేదలకు ప్రభుత్వం రూ. 2500 పింఛన్ ఇవ్వాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. అయతే ఆఘమేఘాలపై డిఆర్‌డిఏ సిబ్బందితో సిఆర్‌డిఏ అధికారుల పర్యవేక్షణలో రూ 2500 పింఛన్ లబ్ధిదారులపై సర్వే నిర్వహించారు. వ్యవసాయ భూమి లేనివారిని ఈ జాబితాలో చేర్చారు. రాజధాని ప్రాంతంలోని 29 గ్రామాల్లో సుమారుగా 35 వేల మంది ఉన్నారని డిఆర్‌డిఏ సర్వే ఫలితాల ద్వారా ప్రకటించారు. అనంతరం తుది జాబితా సర్వేలో 25 వేల మంది అని పేర్కొన్నారు. ఇటీవల సిఆర్‌డీఏ కమిషనర్ సుమారు 17,500 భూమి లేని నిరుపేదలు ఉన్నారని ప్రకటించారు. మళ్ళీ 16,500 మంది మాత్రమేనని సిఆర్‌డిఏ అడిషనల్ కమిషనర్ చెన్నకేశవులు తెలిపారు. అసలు 13 వేల మంది జాబితా మాత్రమే సిఆర్‌డిఏ అధికారుల వద్దకు చేరడం విశేషం. అదేమని అడిగితే ఇంకా తుది సర్వే జాబితా విడుదల కావలసి ఉందని సెలవిస్తున్నారు. ఇదే క్రమంలో ప్రభుత్వం సుమారుగా 22 వేల మంది లబ్ధిదారులకు రూ 2500కి పింఛన్ ఇచ్చేందుకు నిధులు విడుదల చేసినట్లు ప్రకటించింది. సీఎం చంద్రబాబు మాటలకు, సిఆర్‌డిఏ అధికారుల మాటలకు ఎక్కడా పొంతన కుదరకపోవడంతో ఈ లెక్కలు, జాబితాలు పేదలకు వరాలుగా మారతాయో, శాపాలుగా మారతాయో అర్థంకాక ఆందోళన చెందుతున్నారు. అంకెల గారడీ ఆపి అసలు లెక్కలు తేల్చాలని ఇప్పటికైనా అర్హులు జాబితాలను పంచాయతీ కార్యాలయాల వద్ద ప్రజలకు అందుబాటులో ఉంచాలని వారు కోరుతున్నారు. ఇదే క్రమంలో ఏదైనా కారణాల వల్ల అర్హత జాబితాలో పేరులేని వారు తిరిగి సత్వరం విచారణ జరిపించుకుని అర్హత పొందేలా అధికారులు ఏర్పాటు చేయాలని లబ్ధిదారులు కోరుతున్నారు.



### గ్రామాల్లో ఉన్న కొస్టాలు, పవర్‌గ్రిడ్ టవర్ లైన్‌లపై

# స్పష్టత ఇవ్వండి

### ప్రభుత్వానికి మండల ప్రజల వినతి

**ఆర్‌వి ప్రతినిధి :** గ్రామ శివారులలో ఉన్న సొంత పొలాల్లో గేదెల కొస్టాలు, పాకలు, చావిడులు నిర్మించుకోవడం గ్రామీణ ప్రాంతాలలో తరతరాలు వస్తున్న పద్ధతి. ఈ నేపథ్యంలో ల్యాండ్ పూలింగ్ ద్వారా వాటికి తీసుకుంటారా, గ్రామ కంఠంలో వదిలేస్తారు? పంటపొలాల్లో పవర్ గ్రిడ్ టవర్‌లు ఉన్న పొలాల పరిస్థితి ఏమిటి, పొలాల్లో నిర్మించుకున్న పౌల్ట్రీఫారాల పరిస్థితి ఏమిటని రైతులు గతంలో తుళ్ళూరు మండలంలో పర్యటించిన మంత్రులను, అధికారులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామం కంఠంలో ఉన్న వాటి జోలికి ఎట్టి పరిస్థితులలో వెళ్లమని గ్రామంతో పాటు పెరిగినవి గ్రామంలోకే వస్తాయని వివరించారు. అయితే పవర్ గ్రిడ్ టవర్‌లు ఉన్న పొలాలను కూడా ల్యాండ్ పూలింగ్‌లో తీసుకుంటామని రైతులకు నష్టం రానీయమని, వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు వంటివి పౌల్ట్రీ ఫారాలు వంటివి ఏర్పాటు చేసుకున్న వాటి విషయంలో సరైన నిర్ణయం తీసుకుంటాయని వారన్నారు. ఇదే క్రమంలో ఎలింటి రెవెన్యూ పరమైన సమస్యలు వున్నా అందుబాటులో వుండే భూ సమీకృత అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ నేపథ్యంలో ఎంఎల్ఏ శ్రావణ్‌కుమార్ భూ సమీకరణ దరఖాస్తులు, ఫారం 9(1), 9(2), 9(3) తదితర వాటి గురించి రైతులకు వివరించారు.

# బోల్తాపడుతున్న భారీ వాహనాలు

**ఆర్‌వి ప్రతినిధి :** రాజధాని ప్రాంతంలోని రహదారులు ప్రమాదాలకు నిలయంగా మారుతున్నాయి. ఇసుక క్వారీలు, రాజధాని నిర్మాణ కార్యక్రమాలతో పాటు విజయవాడ అమరావతి టూరిస్టుల తాకిడి వల్ల ఈ ప్రాంతం నానాటికీ రద్దీగా మారుతోంది. దీంతో ఎక్కడ చూసినా ఏదో ఒక ప్రమాదం భారిన పడుతున్న వాహనాలతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఈ ఘటనల వల్ల పాఠశాలలకు వెళ్ళే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు వారం రోజులుగా మండలంలోని విజయవాడ తుళ్ళూరు రహదారిలో రహదారి విస్తరణ పనులు వేగంగా నిర్వహిస్తున్నారు. ప్రమాదాల తీవ్రత మరింత పెరిగిందని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా వాహనాల వేగాన్ని అదుపు చేయడంతో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని రాజధాని ప్రజలు కోరుతున్నారు.





## క్రికెట్‌ను శ్వాసిస్తూ.. శాసిస్తున్న

# ఆ ముగ్గురు..

**భారత క్రికెట్‌ను ముగ్గురు క్రికెటర్లు తమ విశేష ప్రతిభతో శాసిస్తున్నారు. ఆటగాళ్లుగా మైదానంలో అద్భుత సేవలందించి ప్రపంచ క్రికెట్‌లో భారత్ తరపున అనేక రికార్డులు తిరగరాసిన వీరు ఇప్పుడు యువ క్రికెటర్లను తయారు చేయడంతో పాటు క్రీడా అభివృద్ధికి తమదైన శైలిలో కృషి చేస్తున్నారు. వారు మరెవరో కాదు.. భారత జట్టు మాజీ కెప్టెన్లు సౌరవ్ గంగూలీ, రాహుల్ ద్రావిడ్, సచిన్ టెండూల్కర్. వీరు ముగ్గురూ భారత క్రికెట్‌లో ఒక శకాన్ని సృష్టించారనడంలో అతిశయోక్తి లేదు. అంకితభావం, క్రికట్‌ను ప్రేమించే గుణం, ఆటను ఆస్వాధించడంతో పాటు వ్యక్తి గతంగా కొన్ని మంచి లక్షణాలు ఉండడంతో వారు ఇప్పటికీ భారత క్రికెట్‌ను శాసించగలుగుతున్నారు.**

### నాయకత్వంలో గంగూలీదో ప్రత్యేక శైలి

గతంలో భారత క్రికెట్ జట్టు కెప్టెన్‌లుగా సేవలందించిన వారికి పూర్తి భిన్నమైన శైలి గంగూలీది. ప్రత్యర్థి జట్లపై మానసికంగా విజయం సాధించాలనేది ఇతని భావన. అందుకే ప్రత్యర్థి జట్లు రెచ్చగొడితే దీటుగా మాటలతో పాటు చేతలతో సమాధానం చెప్పే విధంగా తోటి ఆటగాళ్లను ప్రోత్సహించి కొత్త సంప్రదాయానికి నాంది పలికాడు గంగూలీ. దుందుడుకుగా వ్యవహరించి ఇతర జట్ల ఆటగాళ్లను ఆపహాస్యం చేసే ఆస్ట్రేలియా జట్టుకు భారత జట్టు అతని సారథ్యంలో గట్టిగా బుద్ధి చెప్పింది. మన జట్టు ప్రపంచంలో ఏ జట్టుకు తీసిపోదని చెప్పడమే గంగూలీ సిద్ధాంతం. అందులో అతను విజయవంతం అయ్యాడు. ఎందరో యువ ఆటగాళ్లను వెలుగులోకి తీసుకువచ్చిన ఘనత కూడా బెంగాలీ బాబుదే. జట్టు ఎంపికలో ఎటువంటి రాజీ పడేవాడు కాదు. ఈ విషయంలో ఎన్నడూ వెనకడుగు వేయకపోవడం వల్లే అనుకున్నవన్నీ సాధించగలగిగాడు. గంగూలీ కెప్టెన్‌గాను, బ్యాట్స్‌మన్‌గా విజయం సాధించడంలో ద్రావిడ్, సచిన్‌ల సహకారం ఎంతో ఉంది. జట్టుకు కీపర్‌గా అదనపు బాధ్యతలు నిర్వర్తించడంతో పాటు గంగూలీతో కలసి అనేక మంచి భాగస్వామ్యాలు అందించడంలో ద్రావిడ్ పాత్ర అభినందనీయం. ఇటీవల మరణించిన బీసీసీఐ చైర్మన్ జగ్‌మోహన్ దాల్మియా వెన్నంటి ఉండడంతో పాటు ప్రతి విషయంలోనూ వత్తాసు పలకడంతో భారత క్రికెట్ కెప్టెన్‌గా గంగూలీకి గొప్పగా వెలిగాడు. దాల్మియా మరణంతో ఖాళీ అయిన క్రికెట్ బోర్డ్ ఆఫ్ బెంగాల్ (క్యాబ్) అధ్యక్ష పదవిని గంగూలీకే కట్టబెట్టారు. దాల్మియా దశాబ్దాల పాటు భారత క్రికెట్ నిర్వహణను శాసించగా, ఇప్పుడు ఆయన వారసుడిగా గంగూలీ అవతరించాడని చెప్పక తప్పదు. ఇక బీసీసీఐ సలహా మండలిలో సచిన్, గంగూలీలు సభ్యులుగా ఉండ డంతో భారత క్రికెట్ కోచ్‌ల నియామకం, క్రీడాభివృద్ధికి తీసు కోవాల్సిన చర్యల విషయంలో తమ ముద్రను వేయడం ప్రారంభించారు.

### కోచ్‌గానూ రాణిస్తున్న ద్రావిడ్

భారత క్రికెట్ జట్టు 'వాల్' అని క్రికెట్ లోకం అభిమానంగా పిలిచే రాహుల్ ద్రావిడ్ కష్టపడే తత్వంతో పాటు స్టైలిష్ బ్యాటింగ్‌తో అందరి మనసు దోచుకున్నాడు. వన్డే క్రికెట్‌కు పనికిరాడని, టెస్ట్ ఆటగాడని ముద్ర వేయడంతో ఒక దశలో తీవ్ర ఒత్తిడి ఎదుర్కొన్నాడు. విమర్శలను పట్టించుకోకుండా ప్రతి బంతినీ ఆస్వాదిస్తూ సొగసైన షాట్లతో లక్షలాది మంది అభిమానులను అలరించాడు. ప్రత్యర్థి జట్ల బౌలింగ్‌కు ఒక్కొక్క బ్యాట్స్‌మన్ పెవిలియన్ బాట పడుతుంటే ద్రావిడ్ మాత్రం తొణకకుండా తన పని చేసుకుంటూ పోయేవాడు. ద్రావిడ్ వికెట్ పడనంత వరకు భారత జట్టు విజయంపై అభిమానులకు అనుమానాలు ఉండేవి కావు. దీంతో అతడు వాల్‌గా అవతరించాడు. మిస్టర్ డిపెండబుల్‌గా కూడా ద్రావిడ్‌ను పిలుస్తారు.

గంగూలీ, సచిన్‌లతో కలసి అనేక వికెట్లకు రికార్డు భాగస్వామ్యాలు అందించిన ద్రావిడ్ పిచ్‌లో శాంతంగా, ఒక మునిలా కనిపించే వాడు. మంచి క్రికెటర్‌గానే కాకుండా వివాదరహితుడిగా, స్నేహశీలిగా ద్రావిడ్ మెలిగాడు. భారత జట్టులో గంగూలీ నిష్క్రమణ తర్వాత సారథ్య బాధ్యతలు నిర్వహించిన ద్రావిడ్ నాయకుడిగా కూడా రాణించాడు. అప్రతిహత విజయాలతో రికార్డులు సాధించాడు. ప్రపంచకప్‌లో జట్టు వైఫల్యంతో నాయకత్వాన్ని వదిలేశాడు. ఇప్పుడు భారత 'ఎ' టీం కోచ్‌గా బాధ్యతలు తీసుకున్నాడు. యువ ఆటగాళ్లలో స్ఫూర్తిని నింపి, వారిలో ఆత్మ విశ్వాసాన్ని పెంచి విజయాల వైపు నడిపిస్తున్నాడు. వరుసగా మూడు సిరీస్‌లలో భారత ఎ జట్టు విజయానికి ద్రావిడ్ మార్గదర్శకత్వమే కారణమని యువక్రీడాకారులు చెబుతున్నారు. దీంతో భారత జట్టుకు భవిష్యత్తులో విదేశీ కోచ్‌ల అవసరం రాకపోవచ్చని స్పష్టమవుతోంది. కొత్త పాత్రలో కూడా రాణిస్తున్న ద్రావిడ్ యువక్రికెటర్లకు నిజమైన మార్గదర్శకుడు.

### సచిన్.. క్రికెట్ గాడ్..

డాన్ బ్రాడ్‌మన్ తర్వాత ప్రపంచ క్రికెట్‌లో దేవుడిగా కొలిచే స్థాయికి సచిన్ చేరాడు. నరనరాల్లో క్రికెట్‌ను జీర్ణించుకుని, క్రికెట్‌ను శ్వాసించే సచిన్ ఎన్నో అద్భుతాలకు కేంద్రబిందువు. సచిన్ ఆట చూడడానికి కళ్లు చాలేవి కావు. విజయావకాశాలతో సంబంధం లేకుండా అభిమానులు అతని ఆటను మాత్రమే ఆస్వాదించాలని స్టేడియానికి వచ్చే వారంటే అతిశయోక్తి కాదు. అతి చిన్న వయసులోనే జట్టులో స్థానం సంపాదించి ఆట కోసమే పరితపించిన సచిన్ వన్డేలు, టెస్ట్‌ల్లో అత్యధిక సెంచరీలు వంటి రికార్డులు ఎన్నో నెలకొల్పాడు. తన రిటైర్మెంట్ రోజునే భారత రత్న బిరుదును ప్రభుత్వం ప్రకటించిందంటే సచిన్ గొప్పతనానికి ఇంతకంటే అవార్డు ఏముంటుంది. కెప్టెన్‌గా అనుకున్న స్థాయిలో రాణించకపోయినా భేషజాలకు పోకుండా గంగూలీ, ద్రావిడ్, ధోనీలు సారథులుగా రాణించడానికి బ్యాట్‌తో మద్దతు పలికాడు. సచిన్ గురించి, అతని రికార్డులు గురించి చెప్పాలంటే పేజీలు చాలవేమో. సచిన్ ఇప్పుడు బీసీసీఐ సలహా కమిటీ సభ్యుడిగా కొనసాగుతున్నాడు. భలోష్యత్తులో కొత్త బాధ్యతలు కూడా తీసుకుని రాణిస్తాడనడంలో ఎటువంటి సందేహం లేదు.



బ్యాట్‌తో చిన్నారి సచిన్

## సినిమా

ఈ వారం విడుదల కానున్న సినిమాల గురించి ప్రేక్షకులకు సంక్షిప్తంగా వివరించాలని రాజధాని వార్తలు కోరుకుంటోంది . అందులో భాగంగా రెండు తెలుగు సినిమాలు గురించి మీకు తెలియచేస్తున్నాం....




**రుద్రమదేవి** చారిత్రాత్మక కాకతీయ రాజ్యంపై అనేక అధ్యయనాలు చేసి గుణశేఖర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందించిన సినిమా రుద్రమదేవి. ఆర్థిక అననుకూల పరిస్థితుల మధ్య అనేక సార్లు విడుదల తేదీ వాయిదా పడినప్పటికీ, అక్టోబరు 2న విడుదల అవుతుందని పక్కాగా చెబుతున్నారు. కథ, స్క్రీన్‌ప్లే, డైరెక్షన్, ప్రొడక్షన్ అంతా గుణశేఖరే చూసుకున్నారు. ఈ సినిమాను తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో విడుదల చేయనున్నారు. అనుష్కషెట్టి రాణి రుద్రమదేవిగా రూపొందిన ఈ సినిమాలో 6 పాటలు ఉన్నాయి. ఉగాది సందర్భంగా సినిమాలోని 3 పాటలను విశాఖపట్నంలో విడుదల చేశారు. మిగతా 3 పాటలను తరువాతి రోజు వరంగల్‌లో విడుదల చేశారు. భారీ తారాగణంతో ఈ సినిమా రూపొందింది. గుణశేఖర్ ఈ సినిమాపై చాలా ఆశలు పెట్టుకున్నారు. అనుష్క శెట్టి -రుద్రమదేవి, రానా దగ్గుపాటి -చాళుక్య వీరభద్ర, అల్లుఅర్జున్ - గోనగంగారెడ్డి, విక్రమ్‌జీత్ విర్క్- మహాదేవ నాయకుడు, కృష్ణంరాజు- గణపతిదేవుడు, సుమన్ హరిహర దేవుడు, ప్రకాష్‌రాజ్- శివదేవయ్య, ఆతిధ్యమీనన్- మురారిదేవుడు, బ్రహ్మానందం- రఘుపతివీరరాజు, నిత్యామీనన్-ముక్తాంభ, క్యాథరిన్ థెరీస్సా- అన్నాంబిక, హంసానందిని - మదనిక, అజయ్ -ప్రసాదాధిత్య, బాబాసెహగల్- నాగదేవుడు, ఆహుతి ప్రసాద్-కోటారెడ్డి, వేణుమాధవ్-టిట్టిభి, ప్రభ-సోమాంబ, తనికెళ్ల భరణి, ఎల్‌బీశ్రీరాం ఏవీఎస్ మొదలైన వారంతా నటించారు.








సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ, వారపత్రిక

# రాజధాని వార్తలు

## 'రాజధానివార్తలు' వారపత్రిక ను ప్రారంభిస్తున్న యాజమాన్యానికి, ప్రారంభోత్సవానికి విచ్చేయుచున్న అతిధులు, ఆహుతులకు, సన్మాన గ్రహీత శ్రీ పద్మశ్రీ తుర్లపాటి కుటుంబరావు గారికి నవ్యాంధ్ర రాజధాని ప్రజల హార్ధిక శుభాకాంక్షలు.

## రాజధానివార్తలు వారపత్రిక అభివృద్ధి పథంలో పయనించాలని కోరుకుంటూ 'రాజధానివార్తలు' అభిమాన పాత్రులు



| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| Kommineni Ramaanjneyulu | Karnaati Rveemdrababu | Ardhala Sadasivarao | Bandla Pattabhiramaih | Bandla Srinuvasarao | Battula Kishor | Bellamkonda Narasimharao | Bhaashyam Veeramjaneyulu |
| Gadde Nageswararao | Dhanekula Ramarao | Damineni Srinuvasarao | Daavuluri Poturaaju | Chilukuri Venkatareddi | Burra Venkatasivareddi | Jonnakuti Veerlankaih | Jammula Narendrababu |
| Jammula Anil | J. Rambabu | J. Murtaiah | Inampudi Chalapatirao | Hemasundar | KV. Krishnarao | Koppula Seshagirirao | Koppula Reddiah |
| Kondepati Stishchandra | Kommineni Veeraiah | Kommineni Suresh | Kommineni Sivaih | Kommineni Satyanarayana | Kommineni Venkata Krishna Rao | Kommineni Gandhi | Katta Rajendra |
| Kata Appararao | Kanti Brahmaih | Jonnalagadda Sankararao | Sambasivarao | Puvvada Umamaheswararao | Puvvada Surendrababu | Puvvada Seshubabu | T. Varaprasadareddi |
| Putti Sastri | Putti Apparao | Pattipati Nagamalleswararao | Nutalapati Ramarao | Nannapaneni Sadasivarao | Namburu Srinivasarao | Naidu Nageswararao | T. Ramarao |
| MV Ramireddi | Muvva Pedabapireddi | Mullamudi Ravi | Vejendla Sivaprasad | Turaka Srinu | Tondepu Ramasivagupta | Tippugudisa Ravi | Seshagirirao |

Editor-in-Chief : Pattan H Khan, Printed and Published by him, APTEL14598. Printed at Jagathi Publications Ltd., D.No. 5-625, Vadlamudi road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist., A.P..
Cell : 94406 62699, email : rv@rajadhanivartalu.com